



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట


మంగళవారం 26 ఆగష్టు 2025


# పార్కు స్థలం ఆక్రమణ

## ◆జిల్లా కలెక్టర్‌కి కాలనీ వాసుల ఫిర్యాదు

**సంగారెడ్డి కలెక్టరేట్ మేజర్ న్యూస్.**

సంగారెడ్డి మున్సిపల్ పరిధిలోని 34వ వార్డ్, రాంచంద్ర రెడ్డి కాలనీలో పార్కు స్థలం ఆక్రమణపై వివాదం ముదురుతోంది. వివరాల్లోకి వెళితే





మిగతా 2 లో..

# గతపాలకుల తప్పిదాలతోనే రోడ్డు ప్రమాదాలు

## ◆ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ



**పుల్కల్ మేజర్ న్యూస్**

నేషనల్ హైవేపై రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని, అవసరమైన చోట అండర్‌పాస్‌లు, ఫ్లైఓవర్లు నిర్మించాలని పలుమార్లు నేషనల్ హైవే అథారిటీకి విజ్ఞప్తి చేసిన మంత్రి..ఈ నేపథ్యంలో అండర్‌పాసుల, ఫ్లైఓవర్ల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్

మిగతా 2 లో..

# తెల్లవారక ముందే మద్యం జోరు



## ◆సంగారెడ్డి పట్టణంలో పర్మిట్ రూములలో అక్రమ తతంగం

## ◆ఆబ్కారి శాఖ నిర్లక్ష్యం

**సంగారెడ్డి కలెక్టరేట్ మేజర్ న్యూస్.**

సంగారెడ్డి పట్టణంలో పర్మిట్ రూముల మద్యం విక్రయాలపై ఆగ్రహం వ్యక్తమవుతోంది.

మిగతా 2 లో..

# హార్టికల్చర్ అధికారులు ఎక్కడ?

⇨రైతుల్లో అనుమానాలు సబ్సిడీలు, లాభసాటి పంటలపై స్పష్టత ఎక్కడ?

**కొండాపూర్ మేజర్ న్యూస్**

మండలంలో పండ్లతోటలు, పూలతోటలు, కూరగాయల సాగు పై రైతులకు ప్రభుత్వం అనేక పథకాలు, సబ్సిడీలు అందిస్తోందని చెబుతుంటే వాటి గురించి రైతులకు స్పష్టమైన సమాచారం అందించడం హార్టికల్చర్ శాఖ అధికారులు విస్మరించినట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఎవరూ కనిపించలేదు: మండల మీటింగ్‌లు, ప్రతి సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమాల్లో

మిగతా 2 లో..

# వసతి గృహ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

## ◆ జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య

**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి**

సంగారెడ్డి పట్టణంలోని మహాత్మా జ్యోతిబా (బాలుర) సంక్షేమ వసతి గృహాన్ని సోమవారం నాడు కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న భోజన నాణ్యతను పరిశీలించి, వంటశాల, వంట సామగ్రి పరిశుభ్రతను తనిఖీ చేశారు. అలాగే విద్యార్థుల హాజరు, చదువు పురోగతి, అధ్యాపకుల హాజరు రిజిస్టర్లు, వసతి గృహ పరిసరాలు స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్



మిగతా 2 లో..

# ప్రజలందరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలి

⇨మట్టి విగ్రహాలనే పూజించాలని

⇨ మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.

⇨ తూప్రాన్ మున్సిపాలిటీ పర్యటనలో అల్లాపూర్ గ్రామంలో గణపతి మట్టి విగ్రహాల తయారీ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలిన

**మెదక్ మేజర్ న్యూస్**

తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని అల్లాపూర్ లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాల్లో మట్టి విగ్రహాలనే పూజించాలని వివిధ రంగులతో, విష



మిగతా 2 లో..

# గతపాలకుల తప్పిదాలతోనే రోడ్డు ప్రమాదాలు

(మొదటి పేజీ తరువాయి..)

ఇచ్చిన ఎన్‌హెచ్‌ఏఐ..అండర్‌పాసులు, ఫ్లైఓవర్లు ఎక్కడెక్కడ నిర్మించాలో నిర్ణయించడానికి పరిశీలన కోసం ఎన్‌హెచ్‌ఏఐ మేనేజర్ (టెక్నికల్) బోడ దేవిలాల్, ఎన్‌హెచ్‌ఏఐ మేనేజర్ (ఓ ఎం) మహేశ్, సైట్ ఇంజనీర్ కిరణ్, ఇతర ఉన్నతాధికారులు సోమవారం అందోల్‌కు వచ్చారు.యాక్సిడెంట్లు జరుగుతున్న ప్రాంతాలను స్వయంగా చూపించి, ఆయా ప్రాంతాల్లో అండర్‌పాసులు, ఫ్లైఓవర్ల నిర్మాణ ఆవశ్యకతను అధికారులకు మంత్రి వివరించారు.అందోల్ నియోజకవర్గంలోని శివ్వంపేట, తాడ్‌దాన్‌పల్లి, అల్మాయ్‌పేట్ చౌరస్తా, బొడ్మట్‌పల్లి వద్ద యాక్సిడెంట్ స్పాట్లను అధికారులకు చూపించిన మంత్రి..ఎన్‌హెచ్ అధికారులను కూర్చోబెట్టుకుని, తానే స్వయంగా కారు నడుపుతూ అధికారులకు సూచనలు చేసిన మంత్రి..జోగిపేట్, డాకూర్ గ్రామాల వైపు నుంచి వచ్చే వాహనాలు నేషనల్ హైవే ఎక్కాలన్నా, నేషనల్ హైవే నుంచి ఈ గ్రామాల వైపు వెళ్లడానికి ప్రస్తుతం సర్వీస్ రోడ్డుపైనే సుమారు 6 కిలో మీటర్ల వరకూ ప్రయాణించాల్సి వస్తోంది. మధ్యలో యూటర్న్‌లు కూడా లేవు. దీనివల్ల ఈ ప్రాంత ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఎన్‌హెచ్ అధికారులకు మంత్రి వివరించారు. అక్కడున్న పరిస్థితులను అధికారులకు చూపించి, డాకూరు, జోగిపేట్ నుంచి వచ్చి, పోయే వాహనాలకు నేషనల్ హైవే మీదకు ఎక్కడానికి, దిగడానికి 500 మీటర్ల దూరంలోనే యాక్సెస్ ఇవ్వాలని మంత్రి సూచించారు. దీనికి ఎన్‌హెచ్ అధికారులు సానుకూలంగా స్పందించారు.

# ప్రజలందరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలి



(మొదటి పేజీ తరువాయి..)

రసాయనాలతో తయారు చేసిన వినాయక ప్రతిమలను పూజకు ఉపయోగించరాదని .రంగు రంగుల విగ్రహాలు అత్యంత ప్రమాదకరం. నిమజ్జనంలో జలజీవరాశులకు హాని చేస్తాయన్నారు. పర్యావరణానికి అనుకూ లమైన మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకుని పర్యావరణాన్ని కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉందన్నారు.మట్టి ప్రతిమ లను పూజించి సంస్కృతి సాంప్రదా యాలను పరిరక్షిస్తూ పర్యా వరణ పరిరక్షణలో భాగస్వాము లమవుదాం... కలెక్టర్ హితవు పలికారు. మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ ఏఈ మధు, మున్సిపల్ సిబ్బంది, గ్రామస్తులు కుమ్మరి బాలకృష్ణ వారి బృందం తదితరులు పాల్గొన్నారు,

# తెల్లవారక ముందే మద్యం జోరు





(మొదటి పేజీ తరువాయి..)

పట్టణంలో సుమారు ఆరు మద్యం దుకాణాల్లో తెల్లవారక ముందే, ఉదయం 6 గంటల నుంచే మద్యం విక్రయాలు సాగుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న ఈ అక్రమాలకు ఆప్కారి శాఖ అంగుళం కదలకపోవడం ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది. ప్రజల ఫిర్యాదులపై మీడియా ప్రతినిధులు స్వయంగా వీడియో ఆధారా లతో ఎక్సైజ్ అధికారులకు కంప్లైంట్ చేసినా, పట్టించుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. వివరాలు అడిగితే "మేము కేసులు నమోదు చేశాం" అంటూ బుకాయిస్తున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు. ఇదే విషయంపై ఎక్సైజ్ సూపరింటెండెంట్‌ను సంప్రదించగా, "నాకు సంబంధం లేదు, సీఐని కలవండి" అన్న సమాధానం ఇవ్వడం మరింత సంచలనం రేపుతోంది."ఇలా కొనసాగితే మా బతుకులు మట్టిలో కలిసిపోతాయి. మేము అడ్డమీదేకు వచ్చే లేబర్ ప్రజలు. మద్యం విక్రయాల వల్ల ఇళ్లలో కలహాలు, అప్పులు, ఆర్థిక కష్టాలు మాకే భారం అవుతున్నాయి" అని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.అక్రమ మద్యం విక్ర యాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని, ఆప్కారి శాఖ నిర్లక్ష్యం పై జిల్లా కలెక్టర్ దృష్టి సారించి కఠిన చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# పార్కు స్థలం ఆక్రమణ

(మొదటి పేజీ తరువాయి..)

కాలనీలోని సర్వే నెంబర్ 403, లే అవుట్ నెంబర్ 18/91 ప్రకారం దాదాపు 1100 గజాల పార్క్ స్థలాన్ని ప్రైవేట్ వ్యక్తులు అక్రమంగా ఆక్రమించేందుకు యత్నిస్తున్నారని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు.ఇప్పటికే కొంతమంది వ్యక్తులు మల్కాపూర్, తోడల్ గూడెం సర్వే నంబర్లు 239కి అనుసంధానించి నిర్మాణ పనులు మొదలుపెట్టారని తెలిసింది. గతంలో ఈ విషయం బయటపడగానే కాలనీ వాసులు ఫిర్యాదు చేయగా, మున్సిపల్ కమిషనర్ వచ్చి ఆ పనులను నిలిపివేశారు. అదేవిధంగా పార్క్ ఓపెన్ స్పేస్ హద్దులు నిర్ధారించేందుకు కొలతలు తీసినప్పటికీ, అప్పటి టీపీఓ బదిలీ కావడంతో రిపోర్ట్ పెండింగ్‌లోనే ఉందని స్థానికులు చెబుతున్నారు.ఇక ఇటీవల మళ్లీ నిర్మాణ పనులు ప్రారంభం కావడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే సర్వే నెంబర్ 403లోని లే అవుట్ పార్క్ స్థలాన్ని సర్వే చేయించి, బౌండరీ ఫిక్స్ చేసి, ఆక్రమణలను తొలగించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.ఈ మేరకు జిల్లా కలెక్టర్‌కు కాలనీ వాసులు ఎం. విజయ, అశోక్, మహమ్మద్ షఫీ, గోపాల్, భారతి, ఎం. శ్రీధర్తో పాటు స్థానిక సంఘాలు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సేవా సమితి అధ్యక్షుడు కొండాపురం జగన్ తదితరులు పాల్గొన్నారు. కాలనీ వాసుల స్పష్టమైన డిమాండ్ %-% పార్క్ స్థలం కాలనీ ప్రజల సామాజిక అవసరాల కోసమే వినియోగించాలి. ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతున్నారు.

# వసతి గృహ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి



(మొదటి పేజీ తరువాయి..)

మాట్లాడుతూ... వసతి గృహాలలో విద్యార్థులకు ప్రభుత్వం సకల సదుపాయాలు కల్పించిందని , నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు.విద్యార్థులకు ప్రతి రోజు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు గల ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థులకు రాత్రి భోజనంలో అందించిన ఆహార పదార్థాలు మెనూకు అనుగుణంగా ఉన్నాయా అని పరిశీలించారు. భోజనం సక్రమంగా అందిస్తున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులకు సబ్జెక్టుల వారీగా అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. వర్షాల నేపథ్యంలో దోమల వలన వ్యాపించే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా, వసతి గృహ పరిసరాలలో నిత్యం పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. వసతి గృహాలలో అందుబాటులో ఉన్న తాగునీరు, టాయిలెట్స్ తదితర సదుపాయాలు పరిశీలించారు . ప్రతిరోజు వంటగది, స్టోర్ రూమ్, మరుగుదొడ్లు శుభ్రంగా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ధనరాజ్ ,ఉపాధ్యాయులు ,సంబంధిత అధికారులు ,తదితరులు పాల్గొన్నారు .

# హార్టికల్చర్ అధికారులు ఎక్కడ?

(మొదటి పేజీ తరువాయి..)

హార్టికల్చర్ అధికారులు ఇప్పటివరకు హాజరు కాలేదు.

రైతుల సందేహాలు: ఏ భూముల్లో మామిడి, జామ, నిమ్మ, డ్రాగన్ ఫ్రూట్స్, పామాయిల్ వంటి పంటలు లాభసాటి అవుతాయి? ఏ పంటలకు ఎంత సబ్సిడీ ఉంటుంది? ఎవరిని సంప్రదించాలి? అనే ప్రశ్నలకు సమాధానాలు దొరకడం లేదు.సూచనలు అవసరం: గ్రామాల్లో సమావేశాలు ఏర్పాటు చేసి ఏ తోటలు వేయాలి, ఏ విధంగా సాగు చేయాలి, ఏ సబ్సిడీలు అందుబాటులో ఉన్నాయి అనే వివరాలు తెలియజేస్తే రైతులు ముందుకు వస్తారని అభిప్రాయం. "మండలంలో హార్టికల్చర్ శాఖ అధికారులు నిజంగా ఉన్నారా? లేకపోతే కేటాయించలేదా?" రైతుల డిమాండ్: ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, రైతులతో సమావేశం నిర్వహించి తోటల పెంపకానికి మార్గదర్శకాలు ఇవ్వాలని కోరుతున్నారు.

## పోచమ్మ తల్లి సన్నిధిలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు...



**పటాన్ చేరు మేజర్ న్యూస్**

పటాన్ చేరు పట్టణ పరిధిలోని శాంతినగర్ కాలనీలో, శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి దేవాలయంలో సోమవారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రత్యేక పూజలు, నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గ వ్యాప్తంగా, దేవాలయాలకు తన వంతు సహకారాలు అందించిన, సొంత నిధులు ఖర్చుపెట్టి గుళ్ళు కట్టించిన, ఆ పోచమ్మ తల్లి దీవెనలు ప్రజలందరి పై ఉండాలి అని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్,మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్, సంజీవరెడ్డి, నర్ర బిక్షపతి, నరసింహారెడ్డి, శంకరప్ప, అంజిరెడ్డి, కాలనీ ప్రముఖులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

**జిన్నారం మేజర్ న్యూస్:**




రానున్న గణేష్ ఉత్సవాల నేపథ్యంలో బొల్లారం సిఐ ఎం.రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం పీస్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ యువజన నాయకుడు వి. ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ... గణేష్ నవరాత్రులను భక్తిశ్రద్ధలతో జాగ్రత్తలు వహించి జరుపుకోవాలని సూచించారు. అనుమతులు పొందిన ఉత్సవ నిర్వాహకులు ఆయా శాఖల సూచనలు, సలహాలను తప్పకుండా పాటించాలన్నారు. పోలీసు అధికారులకు సహకరించాలన్నారు. మండపాల వద్ద విద్యుత్, తదితర అంశాలపై దృష్టి కేంద్రీకరించి కట్టుదిట్టమైన భద్రతను పాటించాలన్నారు. ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకునేలా ప్రతి ఒక్కరు పరస్పర సహకారం అందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు దశరథ్, కృష్ణారెడ్డి, విద్యుత్ శాఖ అధికారులు ఏ డి మాధవరావు, ఏ ఈ రామకృష్ణారెడ్డి , మున్సిపల్ ఆర్వో నర్సింలు, మేనేజర్ మల్లికార్జున్ స్వామీ, గణేష్ మండప నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానికులు, యువత పాల్గొన్నారు.

## రాయికోడ్ లో భద్రకాళిసమేత వీరభద్రేశ్వర స్వామికి ప్రత్యేక పూజాకార్యక్రమాలు

**రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన రాయికోడ్ లో కొలువుదీరిన భద్రకాళిసమేత వీరభద్రేశ్వర స్వామికి అభిషేకం, అలంకరణ, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆలయంలోఅన్నప్రసాదా వితరణ గావించారు, అనంతరం ఆలయ సన్నిధిలో రాత్రులు భక్తులు భక్తి గీతాలతో భజన చేసి సోమవారం శ్రావణమాసం భజన సమాప్తి ని ఘనంగా నిర్వహించడం జరిగింది.



# ప్రమాద స్థలాల్లో అండర్‌పాస్ వంతేనలు

### రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సీ.దామోదర్ రాజనర్సింహ..

### ఎన్ హెచ్ అధికారులతో కలిసి 161 హైవేను పరిశీలించిన మంత్రి



**అందోల్ మేజర్ న్యూస్:**

జాతీయ ర హదారిపై రోడ్డు ప్రమాదాలు జరుగకుండా చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సీ.దామోదర్ రాజనర్సింహ అన్నారు. జాతీయ రహదారిపై తరుచూగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, అవసరమైన చోట్లలో అండర్ పాస్‌లు, బ్రిడ్జిలు నిర్మించాలని స్థానికుల నుంచి వచ్చిన అభ్యర్థన మేరకు మంత్రి దామోదర్ నేషనల్ హైవే అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో సోమవారం అందోలు నియోజకవర్గంలోని 161 జాతీయ రహదారిని మంత్రి దామోదర్ నేషనల్ హైవే అథారిటీ అధికారులతో కలిసి పరిశీలించారు. చౌటకూర్ మండలంలోని శివ్వంపేట నుంచి మొదలుకొని టేక్మాల్ మండలం బొడ్మట్‌పల్లి వరకు రహదారిని పరిశీలించారు. శివ్వంపేట, తా%వ% దాన్‌పల్లి చౌర స్తా, అల్మాయిపేట, డాకూర్, బొడ్మట్‌పల్లి గ్రామాల జాతీయ రహాదారిపై తరుచూగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, ఈ స్థలాల్లోనే అండర్ పాస్‌లు, వంతేనలను ఏర్పాటు చేయాలని ఎన్‌హెచ్ అధికారులకు మంత్రి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ మాట్లాడుతూ జాతీయ రహదారిపై జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, వాటిని కొంత మేరకైన అదుపు చేసేందుకు నేషనల్ హైవే అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. 161 జాతీయ రహదారి నిర్మాణ సమయంలోనే అవసరమైన చోట్లలో వంతేనలు, అండర్ పాస్‌లను ఏర్పాటు చేయాల్సి ఉండేదని, అప్పటి నాయకుల ఆసమర్థతతో శివ్వంపేట నుంచి బొడ్మట్‌పల్లి వరకు ఉన్న గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వచ్చిందన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని రహదారిపై వంతేనలు, అండర్ పాస్‌లను నిర్మింపజేస్తామని ఆయన హామీనిచ్చారు. మంత్రి హైవే రోడ్డు పరిశీలించి, అండర్ పాస్‌లు, వంతేనలు ఏర్పాటు చేయిస్తానని హామీనివ్వడంపై ఆయా గ్రామాల ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఆయన వెంట ఆర్‌డి ఓ పాండు, మార్క్ ఫేడ్ డైరెక్టర్ జగన్మోహన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం.జగన్మోహన్‌రెడ్డి, డీఎస్పీ సత్తయ్య, తహశీల్దార్ మధుకర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, పీఏసీఎస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ హనుమండ్లు, మాజీ కౌన్సిలర్‌లు ఎస్.సురేందర్‌గౌడ్, పి.ప్రవీణ్‌కుమార్, పిట్ల లక్ష్మణ్, దుర్గేష్, చందర్, మాజీ ఎంపీటీసీ డీజీ.వెంకటేశం, మాజీ సర్పంచ్ తాలెల్మ అశోక్, నాయకులు ధనుంజయ్‌రెడ్డి, గుర్రం కృష్ణ, రవి, శ్రీనివాస్, రాజశేఖర్‌లతో పాటు తదితరులు ఉన్నారు. %-%డాకూర్ బ్రిడ్జి వద్ద అండర్ పాస్: మండలంలోని డాకూర్ వద్ద 161 జాతీయ రహాదారిపై అండర్ పాస్ ఏర్పాటుకు సంబంధించి నేషనల్ హైవే ఆథారిటీ అధికారులు సానుకూలంగా స్పందించారు. సంగుపేట బ్రిడ్జిపై నుంచి డాకూర్ వైపు ఉన్న గ్రామాలు, జోగిపేట వైపు వేళ్లేందుకు అండర్ పాస్ లేకపోవడంతో ఆయా గ్రామాల వైపు వేళ్లే ప్రజలు సర్వీస్ రోడ్డుపైనే ప్రయాణించాల్సి వస్తుంది. తెలియని వారు సంగుపేట బ్రిడ్జిపై నుంచి వేళితే మధ్యలో యూటర్న్, అండర్ పాస్‌లు లేకపోవడంతో,సుమారుగా 6 కిలో మీటర్లు ముందుకు వేళ్లి, తిరిగి 6 కిలో మీటర్లు మొత్తంగా 12 కిలో మీటర్లు అదనంగా ప్రయాణం చేయాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని మంత్రి హైవే అధికారులకు వివరించారు. డాకూర్ బ్రిడ్జి సమీపంలో సుమారుగా 500 మీటర్ల దూరంలోనే వాహనాలు హైవేపైకి వచ్చేందుకు, దిగేందుకు వీలుగా వెసులుబాటును కల్పించాలని మంత్రి వివరించారు. దీంతో నేషనల్ హైవే అధికారులు సానుకూలంగా స్పందించి, ఏర్పాటుకు సుముఖతను వ్యక్తం చేసినట్లు అధికారుల ద్వారా తెలిసింది.

# సి పి ఆర్ ద్వారా ప్రాణాలు కాపాడుధాం


### మన గుండె పదిలం గుండెను కాపాడుదాం గుండె వైద్య నిపుణులు డాక్టర్.రాజేష్



**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

సిపిఆర్ విధానం ద్వారా ప్రాణాలు కాపాడదామని మన గుండె పదిలం గుండెను కాపాడుదామని హెూప్ న్యూరో కార్డియాలజీ హాస్పిటల్ వైద్యులు రాజేష్, స్థానిక ఎస్ ఐ చైతన్య కిరణ్అన్నారు. సోమవారం నాడు మండల కేంద్రమైన రాయికోడ్ లోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల కళాశాల, తెలంగాణ ఆదర్శ పాఠశాల కళాశాలలో సిపిఆర్ విధానం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజంలోఎంతోమంది చిన్నపిల్లల నుంచి మధ్య వయస్కులు ,వృద్ధుల వరకు వయసుతో సంబంధం లేకుండా హార్ట్ ఎటాక్ తో మరణిస్తున్నారని అన్నారు.ఒక వ్యక్తికి హార్ట్ ఎటాక్ వచ్చినప్పుడు అందుబాటులో ఉన్న వ్యక్తులు ఆయనను పరిశీలించి నిర్ధారణ చేసుకున్న తర్వాత సిపిఆర్ విధానాన్ని అవలంబించాలని అది ఏ విధంగా చేయాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. సిపిఆర్ విధానంపై అవగాహన ఉన్నవారు గుండె నొప్పి వచ్చిన వ్యక్తిని కాపాడి అంబులెన్స్ లో కానీ అందుబాటులో ఉన్న ఆసుపత్రికి తరలించి ప్రాణాలను కాపాడిన వారవుతారని అన్నారు. ఈ కార్యక్రమం హెూప్ న్యూరో కార్డియాలజీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమూర్తి లక్షల మందికి సిబిఆర్ విధానం ద్వారా అవగాహన కల్పించాలని వారి ప్రాణాలను కాపాడాలనే ముఖ్య ఉద్దేశంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈయొక్క కార్యక్రమంలో స్థానిక ఎంఈఓ మానయ్య, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి శంకర్, నాయకులు రాములు, రాచయ్య స్వామి,హెూప్ న్యూరో యాజమాన్యం టి శ్రీనివాస్ బి శ్రీనివాస్ తెలంగాణ ఆదర్శ పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ మంజులవాని, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల కళాశాల స్పెషల్ ఆఫీసర్ దీపిక, ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ , ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలతో కాంగ్రెస్ దుకాణం



**సంగారెడ్డి మేజర్ న్యూస్.**

సంగారెడ్డి జిల్లాలోని సిర్గాపూర్ మండలంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలు, రైతులు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్‌రావు, నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ"కాంగ్రెస్ పాలనలో పరిస్థితులు దారుణంగా మారాయి. కాంగ్రెస్ నాయకులు గ్రామాలలో తిరగలేని స్థితి వచ్చింది. అలవికాని హామీలతో గద్దె ఎక్కిన కాంగ్రెస్ పార్టీ పాలన చేతకాక గాలికి వదిలేసింది. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా నిలిపారు. బోకస్ మాటలతో, బోకస్ పాలనతో తెలంగాణ వెనుకబడుతుంది. ఇలాంటి పాలన కొనసాగితే తెలంగాణకు ప్రమాదమే. కేసీఆర్ పాలనలో రైతు బంధు ద్వారా 73 వేల కోట్ల రూపాయలు నేరుగా రైతుల ఖాతాల్లో జమ అయ్యాయి. నాట్లు పడకమునుపే రైతుల ఖాతాలో డబ్బులు చేరేవి. కానీ రేవంత్ సర్కారు మాత్రం ఎన్నికలు దగ్గర పడితేనే రైతులను గుర్తు చేసుకుంటుంది. రైతులకు యూరియా ఎరువులు అందించడంలో కాంగ్రెస్ విఫలమైంది. బ్లాక్ మార్కెట్‌లో యూరియా అమ్ముతున్న పరిస్థితి వచ్చింది. ఇచ్చిన హామీలు ఏ ఒక్కటీ నిలబెట్టుకోలేదు. ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాల్సిన సమయం వచ్చింది. మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి అయితేనే తెలంగాణ ప్రజల బతుకులు బాగుంటాయి. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పి, తిరిగి బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తేవాలి" అని ఆయన పిలుపునిచ్చారు.

# కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి



**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

సదాశివపేట పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న రానే పరిశ్రమలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, కార్మికులకు అందరికీ గుర్తింపు కార్డులు ఈఎస్ఐ పిఎఫ్ బోనస్ ఉచిత క్యాంటీన్ డ్రెస్ సౌకర్యాలు కల్పించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ కంపెనీ యజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు సిఐటియు ఆధ్వర్యంలో కంపెనీ కార్మికులతో కలిసి కంపెనీ గేటు ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రానే పరిశ్రమలో కాంట్రాక్టు కార్మికులు వెట్టి చాకిరి చేస్తున్నారు అన్నారు . పనికి తగ్గ వేతనాలు రావడం లేదు అన్నారు అనేక సంవత్సరాల నుంచి ఈ కంపెనీలో పనిచేస్తున్న నుంచి నెలకు 12 వేల రూపాయలు మాత్రమే ఇస్తున్నారు పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కంపెనీలో పనిచేస్తున్న కార్మికకు ఎలాంటి గుర్తింపు కార్డు లేదు. కార్మికులకు అందరికీ తక్షణమే గుర్తింపు కార్డు ఇవ్వాలని ఆయన యజమాన్యాన్ని డిమాండ్ చేశారు డ్రెస్సు షూ ఉచిత క్యాంటీన్ సౌకర్యం కల్పించాలని అన్నారు ఓటి డబుల్ అమలు చేయాలని కోరారు మహిళా కార్మికులు అనేక రకాల సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు సరైన మూత్రశాలలో లేవు ఫ్యాక్టరీస్ యాక్ట్ చట్ట ప్రకారం పదిమందికి ఒక బాత్రూమ్ ఉండాలన్న నిబంధనను ఈ పరిశ్రమ యజమాన్యం తక్షణమే అమలు చేయాలని ఆయన కోరారు . మహిళా కార్మికులపై వేధింపులు ఆపాలని ఆయన డిమాండ్ చేశారుధర్నా అనంతరం కార్మికుల సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని పరిశ్రమ హెచ్ఆర్ మేనేజర్ కు ఇవ్వడం జరిగింది హెచ్ ఆర్ మేనేజర్ మాట్లాడుతూ మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాను కంపెనీ యాజమాన్యం దృష్టికి తీసుకెళ్తానని ఆయన హామీ ఇచ్చారుఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నీలం మల్లేశం జీ శ్రీనివాస్ పాండురంగం రవికుమార్ ప్రసాద్ జావిద్ దశరథ్ శ్రీనివాస్ కంపెనీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ప్రారంభంమైన ఉర్సు ఉత్సవాలు



**అందోల్ మేజర్ న్యూస్:**

అందోలు మండల పరిధిలోని అన్నాసాగర్ వద్ద ప్రసిద్దిగాంచిన దర్గాను సోమవారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సీ.దామోదర్ రాజనర్సింహ దర్శించుకున్నారు. ఉర్సు ఉత్సవాల్లో భాగంగా ఆయన దర్గాకు విచ్చేయడంతో, దర్గా నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. దర్గాలోని గంధాలు సమర్పించి, చాదర్‌ను కప్పి మొక్కలు తీర్చుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నాసాగర్ దర్గాను దర్శించుకొవడం చాలా సంతోషంగా ఉందన్నారు. కుల, మతాలలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు ఈ దర్గాకు వస్తారని, దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటారని నిర్వాహకులు మంత్రికి వివరించారు. దర్గా ఉర్సు ఉత్సవాలను ఘనంగా జరిపించాలని నిర్వాహకులకు మంత్రి సూచించారు. అనంతరం మంత్రి దర్గా పీఠాదిపతి హజ్రత్ ఖలీల్ ఆశీస్సులు తీసుకున్నారు. ఆయన వెంట రాష్ట్ర మార్క్‌ఫేడ్ డైరెక్టర్ ఎస్.జగన్మోహన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం.జగన్మోహన్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లయ్య, మాజీ వైస్ చైర్మన్ డెవిడ్, మాజీ కౌన్సిలర్‌లు ఎస్. సురేందర్‌గౌడ్, పి. ప్రవీణ్ కుమార్, పి.లక్ష్మణ్, చందర్, దుర్గేష్, శరత్‌బాబు, మాజీ ఎంపీటీసీ డీజీ.వెంకటేశం, మైనార్టీ నాయకులు అబ్బాస్ అలీ, ఖాలీద్, నజీర్, సోహేల్, చోటు ఖాన్, నాయకులు రాజశేఖర్, రవి, శ్రీనివాస్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సాంఘిక సంక్షేమ హాస్టల్ ను సందర్శించిన ఎమ్మార్వో, ఎంపీడీవో

**వట్టిపల్లి సూర్య మేజర్ న్యూస్.**



వట్పల్లి మండలం దేవునూర్ లో గల సాంఘిక సంక్షేమ వసతి గృహం నందుగల విద్యార్థులకు రకరకాల సమస్యలు తలెత్తినాయి. పిల్లలు ఆకలికి తట్టుకోలేక బాధపడుతున్న సంగతి బయటపడింది .ముఖ్యంగా పరమనెంట్ వార్డెన్ లేకపోవడం. వంట మనిషి లేకపోవడం .ఈ విషయం దినపత్రికల ద్వారా ఉన్నతాధికారులకు చేరినది. సోమవారం నాడు ఎమ్మార్వో, ఎంపీడీవో కలసి ,హాస్టల్ విద్యార్థులతో మాట్లాడి ,సమస్యను తెలుసుకున్నారు. ఒక వారం రోజులలో అన్ని సమస్యలు తీరెటట్లు చర్యలు తీసుకుంటామని ,అన్ని వసతులు కల్పిస్తామని ,ఎమ్మార్వో, ఎంపీడీవో విద్యార్థులకు హామీ ఇచ్చినారు. భోజన వసతి కల్పించినారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అంజయ్య ఎంఆర్ఓ చంద్రశేఖర్,గ్రామ కార్యదర్శి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# గ్రామాల సమస్యలపై తాసిల్దార్ కు వినతిపత్రం అందజేసిన... బిజెపి నాయకులు...

**గుమ్మడిదల మేజర్ న్యూస్**



తెలంగాణ రాష్ట్ర బిజెపి పార్టీ పిలుపుమేరకు సోమవారం మండల, అధ్యక్షులు కావలి ఐలేష్ ఆధ్వర్యంలో గుమ్మడిదల మండల కేంద్రంలోని మహారాజ్ చత్రపతి శివాజీ, విగ్రహ ప్రాంగణం నుండి ప్రధాన రహదారిపై ర్యాలీగా, కార్యకర్తలతో తాసిల్దార్ కార్యాలయం కి వెళ్లి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కావలి ఐలేష్ మాట్లాడుతూ.. గుమ్మడిదల మండల పరిధిలోని అన్నారం గ్రామంలోనీ సర్వే నంబర్ 261 లోను రైతులకు, కొంతమందికి పాస్ బుక్కులు అందజేశారు, మిగతా కొంతమందికి, పాస్ బుక్కులు అందించాలి, అని ఆయన కోరారు. అన్నారం పరిధిలోని, పరిశ్రమల వల్ల, రైతులు గ్రామస్తులు ,నానా ఇబ్బందులకు, గురవుతున్నారు. తక్షణమే పరిశ్రమలపై, చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. గుమ్మడిదల, టు, కానుకుంట ప్రధాన రహదారి మరమ్మతులు, చేసి గ్రామాల ప్రజలను ఆదుకోవాలని, ఆయన ఆకాంక్షించారు. నిత్యం రోడ్డు ప్రమాదాలతో, సతమతమవుతున్న వాహనదారులు, తక్షణమే రోడ్డు మరమ్మతులు చేపట్టి, వాహనదారులకు విముక్తిని, కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్యారా నగర్, గ్రామ శివారులో ఏర్పాటు చేస్తున్న, డంప్ యాడ్ ను, తక్షణమే, ఏర్పాటును,కాంగ్రెస్ ప్రభుత్వం విరమించుకోవాలని, ఆయన కోరారు. డంపు యాడ్ వల్ల, రైతులు, గ్రామాల ప్రజలు, అనేక సమస్యల బారిన పడకుండా, డంపు యార్డును, తక్షణమే నల్లవల్లి ఫారెస్ట్ నుండి తరలించాలి, అని ఆయన కోరారు. లేనిపక్షంలో బిజెపి ఆధ్వర్యంలో, దీక్షలు కొనసాగిస్తాం, అని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, మహిళలు ,తదితరులు పాల్గొన్నారు.

# దేశమంతా యూరియా కొరత రైతుల ఆవేదన

## కాంగ్రెస్ సీనియర్ నాయకులు పట్లోళ్ల భాస్కర్ రెడ్డి



**కొండాపూర్ మేజర్ న్యూస్**

వర్షాకాలం పంటలు వేసిన 15 రోజుల్లోనే దేశవ్యాప్తంగా యూరియా కొరత తీవ్రస్థాయికి చేరింది. సరైన సమయంలో ఎరువులు అందక రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సొంత రాష్ట్రం గుజరాత్‌లో కూడా యూరియా కరవు తలెత్తినా, ప్రధాని నరేంద్రమోదీ మాత్రం బీహార్ ఎన్నికలతో బిజీ అయ్యారని కాంగ్రెస్ సీనియర్ నేత పట్లోళ్ల భాస్కర్ రెడ్డి విమర్శించారు. రాష్ట్రానికి బీజేపీ 8 మంది ఎంపీలను గెలిపించినా, ఒక్కరు కూడా యూరియా కోసం కృషి చేయడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా మన రాష్ట్రానికి చెందిన జస్టిస్ సుదర్శన్ రెడ్డిని నిలబెట్టినా రెండు పార్టీలు మద్దతివ్వకపోవడాన్ని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా బీజేపీ ఎంపీలు కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని, రాష్ట్రానికి సరిపడా యూరియా రవాణా అయ్యేలా చూడాలని ఆయన డిమాండ్ చేశారు.

## గణేష్ గడ్డ దేవాలయానికి పాదయాత్రగా వెళ్లిన కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు..

**పటాన్ చేరు మేజర్ న్యూస్**



పటాన్ చేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కాటసుధా, శ్రీనివాస్ గౌడ్ సోమవారం రుద్రారం గ్రామంలోని శ్రీ గణేష్ గడ్డ దేవాలయం కు పాదయాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు కాట సుధారాణి మాట్లాడుతూ... పటాన్ చేరు నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులతో కలిసి అమీన్ పూర్,టు , రుద్రారం గణేష్ గడ్డ శ్రీ సిద్ధి వినాయక ఆలయానికి పాదయాత్రగా, వెళ్లి ఆ గణపతి ఆశీస్సులు పొంది,స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాదయాత్రలో పాల్గొన్నారు.ఆ, సిద్ధి వినాయకుని ఆశీస్సులతో, ప్రజాసేవకు మరింత కృషి చేస్తానని, అధ్యక్షురాలు చెప్పారు.మహిళా శక్తి ఐక్యతకు, ప్రతీక పాదయాత్ర సాగిందని ఆమె అన్నారు. నియోజకవర్గ ప్రజలు అందరూ ఆ సిద్ధి వినాయకుని, ఆశీస్సులతో చల్లగా ఉండాలని, గణనాధుని వేడుకుంది.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, మహిళా మణులు, తదితరులు పాల్గొన్నారు.

## నార్సింగి కస్తూర్బా పాఠశాలలో ఉద్యోగ అవకాశాలు

**చేగుంట:: మేజర్ న్యూస్::**

నార్సింగి కస్తూర్బా పాఠశాలలో తెలుగు ,హిందీ, ఆంగ్లం, గణితం సబ్జెక్టుల్లో అతిథి ఉపాధ్యాయ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రత్యేక అధికారి మమత తెలిపారు. ఇందుకు సంబంధిత సబ్జెక్టులో బి.ఎడ్ తో పాటు టెట్ అర్హత సాధించిన అభ్యర్థులు అర్హులని పేర్కొన్నారు. ఈనెల 27 లోపు చేగుంట మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామ శివారులో గల కస్తూరిబా పాఠశాలలో, నార్సింగి కస్తూర్బా పాఠశాలలో దరఖాస్తులు సమర్పించాలని ఆమె సూచించారు.

# వనమహోత్సవం 100 పూర్తి చేయాలి

### ఎకో ఫ్రెండ్లీ గణేశ్ విగ్రహాల ప్రోత్సాహం
### స్వచ్ఛంద సంస్థల సహకారంతో పర్యావరణ పరిరక్షణ
### అధికారులు క్షేత్రస్థాయిలోపర్యటించాలి




**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి**

జిల్లాలో వనమహోత్సవ కార్యక్రమాలను 100 శాతం పూర్తి చేయాలని కలెక్టర్ పీ.ప్రావీణ్య ఆదేశించారు. నాటిన ప్రతి మొక్కకు జియో ట్యాంక్ ఏర్పాటు చేసి, ఆన్లైన్‌లో నమోదు తప్పనిసరి చేయాలని సూచించారు. ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమం (హెూమ్ షేడ్స్)ను కూడా సమగ్రంగా పూర్తి చేయాలని తెలిపారు.కలెక్టరేట్ కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లాలో నాటిన ప్రతి మొక్క వృథా కాకూడదని, ప్రతి మొక్కను సంరక్షించడానికి బాధ్యత వహించాలని .వనమహోత్సవకార్యక్రమాన్ని నూరు శాతం పూర్తి చేయాలనిఅన్నారు . ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమం (హెూమ్ షేడ్స్)ను కూడా సమగ్రంగా పూర్తి చేయాలని తెలిపారు. జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లాలో ఎక్కడా పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.రెండు వారాల్లో పట్టణాలు, గ్రామాల్లో శానిటేషన్ వ్యవస్థ అదుపులోకి తీసుకురావాలని అన్నారు.మున్సిపల్ కమిషనర్లు, రెవెన్యూ అధికారులు, మండల ప్రత్యేక అధికారులు కలిసి వసతి గృహాలను జాయింట్‌గా పరిశీలించి సమస్యలను వెంటనే పరిష్కరించాలి అని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి విద్యార్థికి మెనూ ప్రకారం పోషక విలువలు గల ఆహారం, శుద్ధమైన త్రాగునీరు అందించాలి , విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ తెలిపారు. వసతి గృహాలలో మౌలిక అవసరాలను గుర్తించి నివేదికలు సమర్పించాలని స్పష్టం చేశారు.వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వసతి గృహాలు, పాఠశాలలు, కాలనీల పరిసరాల్లో వర్షపు నీరు నిల్వ ఉండకుండా ప్రతిరోజూ పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. ఆసుపత్రులలో వైద్యులు, సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు.గణేష్ నవరాత్రి వేడుకలు సమీపిస్తున్న తరుణంలో జిల్లా అధికారులు, స్వచ్ఛంద సంస్థలు కలిసి ఎకో ఫ్రెండ్లీ మట్టి గణేశ్ విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. పర్యావరణాన్ని కాపాడే దిశగా ప్రజలందరూ మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించాలని జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య పిలుపునిచ్చారు.కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కాలుష్య నియంత్రణ మండలి , వాసవి మా ఇల్లు స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ నిర్వహించారు .జిల్లా కలెక్టర్ పీ ప్రావీణ్య అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, నారాయణ ఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి తో కలిసి మట్టి వినాయక విగ్రహాలు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... పర్యావరణాన్ని కాపాడే దిశగా ప్రజలందరూ మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించాలని జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య పిలుపునిచ్చారు.మట్టి గణపతులను ప్రతిష్ఠించడం వలన పర్యావరణానికి మేలు జరుగుతుందని, కాలుష్యాన్ని తగ్గించడానికి ప్రజలు మట్టి గణపతులనే పూజించుకోవాలని సూచించారు.ఎకో ఫ్రెండ్లీ మట్టి గణేశ్ విగ్రహాలను ప్రోచాహించాలని కాలుష్య నియంత్రణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు .మట్టి విగ్రహాలు సహజంగా కరిగి పోయి నీరు, నేల స్వచ్ఛతను కాపాడతాయని ,అందువల్లన ప్రతి కుటుంబం ఎకో ఫ్రెండ్లీ గణపతిని ప్రతిష్ఠించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం కావాలి అని సూచించారు. స్వచ్ఛంద సంస్థలు ఎకో ఫ్రెండ్లీ మట్టి గణేశ్ విగ్రహాల పంపిణీ కార్యక్రమాలు చేపట్టి పర్యావరణ రక్షణకు తోడ్పాటును అందించిన స్వచ్ఛంద సంస్థల కు సహకారాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్ ,మాధురి , డి ఆర్ ఓ పద్మజ రాణి , జడ్పీ సీఈఓ జానకిరెడ్డి ,వాసవి మా ఇల్లు స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు తోపాజి అనంతకిషన్, ,జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# చేగుంటలో బారులు తీరిన యూరియా బాధిత రైతులు

**చేగుంట:: మేజర్ న్యూస్::**



వర్షాకాలంలో వేసిన పంటలకు వేసేందుకు అవసరమైన యూరియా గత వారం రోజులుగా మండల రైతులు చేగుంట లోని దుకాణాల ముందు బారులు తీరిన వారి బాధ పూర్తిగా తొలగడం లేదు. సోమవారం 400 బస్తాల యూరియా ఒక దుకాణానికి చేరుకుంటుందని తెలిసిన రైతులు ఉదయం 6 గంటల నుండి రైతు వేదిక వద్దకు చేరుకొని, రైతులు వరుస కట్టారు. ఉదయం రైతు వేదిక వద్దకు చేరుకున్న వ్యవసాయ అధికారులు ఒక్కొక్క బస్తాకు టోకెన్లు రాయడంలో మునిగారు. ఉదయం నుండి 10 గంటల వరకు రైతులు వరుస లో నిలబడడంతో అసహనానికి లోనయ్యారు. యూరియా సంచులు గోడౌన్లో దించిన తర్వాత రైతులకు అధికారులు ఒక్కో బస్తా టోకెన్లను అందిస్తామని తెలపడంతో,ఆదివారం యూరియా కోసం గంటల కొద్దీ వరుస కట్టిన రైతులకు రెండు బస్తాలు చొప్పున టోకెన్లను అందించారు. ఆదివారం టోకెన్లు ఉన్నా యూరియా దొరకని రైతులు తమకు రెండు బస్తాలు యూరియా కావాలని,ఇవ్వాల్సిందేనని వ్యవసాయ అధికారులతో గొడవకు దిగారు. ఒక బస్తా ఇచ్చేది ఉంటే ఎవరికి ఎరువులు పంచనీయమని పట్టుబట్టారు. దాంతో అధికారులు దిగివచ్చి వారికి రెండు బస్తాలు చొప్పున టోకెన్లు అందించారు. దాంతో ఎక్కువ దూరం వరకు వరుసలో నిలుచున్న కొంతమంది రైతులకు మాత్రమే ఒక్కో బస్తా చొప్పున యూరియా టోకెన్లు అధికారులు అందించారు. చాలామంది రైతులకు వరుసలో నిలబడ్డ ఒక బస్తా కూడా దొరకలేదు. గత 5 రోజులుగా వరుసలో నిలుచున్నా యూరియా దొరకడం లేదన్న రైతులు ఆవేదనకు గురై ఆందోళన చేపట్టారు. ఇంకా చేగుంట మండలానికి యూరియా వచ్చే ఉందని రాగానే అందిస్తామని రైతులకు అధికారులు తెలిపిన నమ్మడం లేదు. ప్రతిసారి అధికారులు ఇదేవిధంగా చెబుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

## ఫిర్యాదుదారుల పట్ల పోలీసులు మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలి



**రేగోడు మేజర్ న్యూస్:**

పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదు దారుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని మెదక్ డిఎస్పి ప్రసన్నకుమార్ అన్నారు. సోమవారం రేగోడు పోలీస్ స్టేషన్ ను మెదక్ డిఎస్పి అకస్మిక తనిఖీ చేసి పరిసరాలు పలు రికార్డులు పరిశీలించారు. పెండింగ్ కేసులు త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది పనితీరు బాగుందని మెదక్ డిఎస్పి ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో అల్లాదుర్గం సర్కిల్ సిఐ రేణుక రెడ్డి ,ఎస్సై పోచయ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## నానో యూరియా పై అవగాహన

**పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్**



రైతులు నానా యూరియా పై అవగాహన పెంచుకోవాలని మండల ఇన్చార్జి వ్యవసాయ అధికారి కృష్ణ అన్నారు. సోమవారం పెద్ద శంకరంపేట మండలం రామోజీ పల్లి లో రైతులకు నానో యూనియన్ కల్పించారు. ఎక్కువగా ఎరువులను వినియోగించడం వల్ల పంటల భూసారం దెబ్బతింటుందని ప్రతి ఏటా పంటల మార్పిడి చేసుకోవాలని సూచించారు. దీంతోపాటు ఆయిల్ ఫామ్ పై రైతులు అవగాహన పెంచుకోవాలని ప్రభుత్వం వీటిపై 90% సబ్సిడీ అందజేస్తుందని ఆయన సూచించారు. కార్యక్రమంలో అఖిల్, మమత, వినీత్, మాజీ ఎంపీపీ బాసాడ రాజు, లివ్ ఫామ్ కంపెనీ అసిస్టెంట్ మేనేజర్ జాన్సన్,రైతులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల పెండింగ్ కమీషన్ చెల్లించాలి



**పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్**

గత ఐదు నెలలుగా పెండింగ్లో ఉన్న రేషన్ డీలర్ల కమీషన్ న్ను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని కోరుతూ మండల రేషన్ డీలర్ల సంఘం అధ్వర్యంలో తహశీల్దార్ శ్రీనివాస్కు సోమవారం వినతిపత్రం అందజేశారు. గత ఎప్రిల్ నుండి ఆగస్ట్ వరకు రేషన్ డీలర్ల కమీషన్ చెల్లించకపోవడంతో డీలర్లు అర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ విషయంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పాత పద్దతిలో కమీషన్ ఖాతాలలో జమచేసేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. శీ కార్యక్రమంలో పండరి, వెంకటేశం, వినోద్, రామాగౌడ్, శ్రీనివాస్ గౌడ్, కిష్టయ్య, నక్కసాయిలు, సైయిందర్ తదితరులున్నారు.

# పేదల నాయకుడు కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్

## మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పల్లెబోయిన పున్నయ్య..



**పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్**

భాగ్యనగర తొలి మేయర్ ముదిరాజ్ మహాసభ వ్యవస్థాపకులు కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ 138 వ జయంతి నీ పెద్ద శంకరంపేట లో నిర్వహించారు.. కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ముదిరాజ్ సంఘం జెండాను ఎగరవేశాలు.. మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పళ్ళేబోయిన పున్నయ్య మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుడు జర్నలిస్టుగా పేదోళ్ల నాయకుడిగా ప్రజల మనసును దోచుకున్న మహా నాయకుడు కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ అని హైదరాబాద్ తొలి మేయర్గా సేవలు అందించిన సమయంలో మాస్టర్ ప్లాన్ రూపకల్పన చేసి మహానగర అభివృద్ధికి బాటలు వేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు.. ముదిరాజ్ జాతి ఐక్యత కోసం ముదిరాజ్ మహాసభను సంఘాన్ని స్థాపించి కులం అభివృద్ధి కోసం ఎనలేని సేవలు అందించాలని గుర్తు చేశారు.. కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ స్ఫూర్తితో మనమంతా ఆయన ఆశయాలను కొనసాగించాలని అన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ముదిరాజులకు బిసి–డి నుంచి బీసీ ఏ లోకి మార్చి తెలంగాణ ప్రభుత్వం న్యాయం చేయాలని అన్నారు.. కృష్ణ స్వామి ముదిరాజ్ అందించిన పోరాట స్ఫూర్తితో బహుజనులమంతా రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా ఎదగాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు జోడు రవీందర్, గాండ్ల సంగమేశ్వర్, పల్లెబోయిన మాణిక్యం, ప్రేమ్ కుమార్, గాండ్ల సాయిలు, వివిధ గ్రామాల ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు



**పెద్దశంకరంపేట మేజర్ న్యూస్**

క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసంతో పాటు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఇంచార్జి తహసీల్దార్ శ్రీనివాస్, ఎంఈఓ వెంకటేశంలు పేర్కొన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి ఎస్ఎఫ్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతర్జాతీయ క్రీడాకారులైన ముందుగా పాఠశాల స్థాయి నుంచే వస్తారని వారిని ఆదర్శంగా తీసుకుని ఉన్నత స్థాయి వరకు వెళ్లాలని విద్యార్థులకు వారు సూచించారు. ఈ సందర్భంగా బాలికలకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆయా పా ఠశాలల వ్యాయమోపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షించారు.

## తహసిల్దార్ కు రేషన్ డీలర్ల వినతి పత్రం



**పాపన్నపేట మేజర్ న్యూస్ :**

రేషన్ డీలర్లకు కమిషన్ వెంటనే విడుదల చేయాలని సోమవారం నాడు తహసిల్దార్ సతీష్ కుమార్ కు మండల రేషన్ డీలర్లు సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ రేషన్ డీలర్లకు 5 నెలల నుండి కమిషన్ రావడంలేదని దీంతో ఆర్థికంగా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి కమిషన్ డబ్బులు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు, ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల రేషన్ డీలర్లు పాల్గొన్నారు

## పోలీస్ స్టేషన్ కు వ్యవసాయ అధికారులను తీసుకెళ్లిన రైతులు

**చేగుంట :మేజర్ న్యూస్ ::**



యూరియా కొరత రైతులను ఆందోళనకు ఆవేదనకు గురి చేయగా వ్యవసాయాధికారులను నిందలకు బాధ్యులను చేయగా పోలీసులు రైతుల బాధను తాము తీర్చేది కాదన్న వేదనకు గురి చేస్తూ రైతులను మాటలతో శాంతింప చేయడంలో ముందు ఉండాల్సి వస్తుంది సోమవారం చేగుంట లోని ఒక దుకాణానికి 400 బస్తాల యూరియా రాగా బారులు తీరిన రైతులలోని కొందరికే అందడంతో ఆవేదన గురైన రైతులు అధికారులను నిందించడం మొదలుపెట్టారు అధికారులు టోకెన్లు రైతులకు పంచి వెళ్ళిపోతుండగా, గత నాలుగైదు రోజులుగా వరుసలో నిలబడ్డ తమకు యూరియా బస్థలు దొరకడం లేదన్న బాధతో అధికారులకు ఎదురెళ్లి మాకు యూరియా బస్తాలు ఇచ్చే వరకు ఎక్కడికి వెళ్లొద్దని పోలీస్ స్టేషన్ కు పదండి అని తీసుకెళ్లారు అక్కడైనా తమ బాధను ఆవేదనను పోలీసు అధికారుల తెలిపితే తమ బాధ తీరుతుందని చలిచారు పోలీసు అధికారుల ముందు వ్యవసాయ అధికారులు తమకు అన్యాయం చేశారని నచ్చినవారికి ఇష్టం వచ్చినన్ని బస్తాలు ఇచ్చారని రైతులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు పోలీసులు రైతుల బాధ విని అనేక విధాలుగా రైతులను సంబంధించి ఎరువులలో ఈ రైతులకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించా%తీ

## విద్యుత్ సబ్ స్టేషన్ ముట్టడించిన రైతులు

**రేగోడు మేజర్ న్యూస్:**

అప్రకటిత కోతలు లేని వ్యవసాయానికి 18 గంటల త్రీఫేస్ విద్యుత్ సరఫరా చేయాలని సోమవారం రేగోడు లోని విద్యుత్ సబ్ స్టేషన్ ను మండలంలోని చౌదర్ పల్లి, కొత్వాల్ పల్లి ,మర్పల్లి ,వెంకటాపురం గ్రామ రైతులు ముట్టడించారు.రైతులు మాట్లాడుతూ రాత్రి పది గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు త్రీఫేస్ విద్యుత్ సరఫరా వ్యవసాయానికి చేయాలని అన్నారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై పోచయ్య సిబ్బందితో కలిసి విద్యుత్ సబ్ స్టేషన్ కు వచ్చి సమస్య పరిష్కారానికి విద్యుత్ అధికారులతో మాట్లాడి రైతులకు ఎస్సై శాంతింప చేశారు. రైతులు విద్యుత్ అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. విద్యుత్ ఏఈ మాట్లాడుతూ రైతుల డిమాండ్ మేరకు,పై అధికారుల ఆదేశానుసారం విద్యుత్ సరఫరా చేయడానికి కృషి చేస్తామని విద్యుత్ ఏఈ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు సాయిలు, జైపాల్ రెడ్డి, సాయిలు, సుధాకర్,చెందర్, శ్రీను, రామయ్య, రాజు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# తూప్రాన్ మండలంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్

## హల్ది వాగు వంతెన నిర్మాణ పనులు వేగం పెంచాలి మెదక్ జిల్లా కలెక్టర్



తూప్రాన్ మండలంలో సోమవారం జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు ముందుగా వెంకటరత్నాపూర్ గ్రామంలో హల్ది వాగు వంతెన నిర్మాణ పనులు సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. జాప్యానికి కల కారణాలు ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకుంటూ సత్వరమే వంతెన నిర్మాణ పనులు పూర్తి చేసి ఉపయోగం లోకి తీసుకురావాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులు ఆదేశించారు. అనంతరం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని పరిశీలిస్తూ త్వరితగతిన ఇండ్లు నిర్మించుకోవాలని పేదవారి సొంతింటి కల నెరవేర్చుకోవాలని అన్నారు గ్రామ పరిసరాలను పరిశీలిస్తూ ప్రజలు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని వ్యక్తిగత శారీరక పరిసరాల పరిశుభ్రత తో పాటు కాచి చల్లార్చిన నీటిని తీసుకుంటూ, వేడివేడి ఆహార పదార్థాల్ని తీసుకోవాలని సూచించారు. మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా వ్యాధులు దరిచేరకుండా దోమల లార్వాలను నిర్మూలనకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటరత్నాపూర్ తాజా మాజీ సర్పంచ్ వెంకటరామిరెడ్డి, అధికారులు పంచాయతీరాజ్ శాఖ ఏ ఈ మధు, గ్రామ సెక్రెటరీ కళ్యాణి, గ్రామస్తులు ప్రజలు పాల్గొన్నారు,

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతర పోరాటం

## - టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు శంకర్ దయాళ్ చారి



**రామాయంపేట మేజర్ న్యూస్**

జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూడబ్ల్యూజే) సంఘం నిరంతరం పోరాటం చేస్తుందని జిల్లా అధ్యక్షులు ఎ. శంకర్ దయాల్ చారి అన్నారు. సోమవారం రామాయంపేట, నిజాంపేట, నార్సింగి మండల కేంద్రాల్లో టీయూడబ్ల్యూజే సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. రామాయంపేట పట్టణ అధ్యక్షులు బసనపల్లి మల్లేశం ఆధ్వర్యంలో ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన శంకర్ దయాల్ చారి జర్నలిస్టులకు సభ్యత్వం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులందరూ ఐక్యంగా ఉంటేనే తమ సమస్యలను పరిష్కరించుకొని, హక్కులను సాధించుకోవచ్చని చెప్పారు. టీయూడబ్ల్యూజే ఏ రాజకీయ పార్టీకి మద్దతుగా పనిచేయదని, పార్టీలకు అతీతంగా జర్నలిస్టుల సమస్యల కోసం పోరాడుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వాలు మంచి పనులు చేస్తే స్వాగతిస్తామని, జర్నలిస్టులకు సమస్యలు సృష్టిస్తే మాత్రం ఎవరిపైనైనా పోరాటం చేస్తామని హెచ్చరించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు పొందని జర్నలిస్టులకు త్వరలోనే ఇళ్లు మంజూరు అయ్యేలా, యూనియన్ తరపున ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. అలాగే జర్నలిస్టులకు త్వరలోనే ప్రభుత్వం హెల్త్ కార్డులు మంజూరు చేసే అవకాశం ఉందని ఆయన తెలిపారు. జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చినా టీయూడబ్ల్యూజే ముందుండి పోరాడుతుందని ఆయన భరోసా ఇచ్చారు. టియుడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డిజి శ్రీనివాస్ శర్మ మాట్లాడుతూ.. యూనియన్ సభ్యులు కొత్త వారైనా, పాతవారైనా తప్పనిసరిగా, యూనియన్ నియమ నిబంధనలకు అనుగుణంగా పనిచేయాలని సూచించారు. సోషల్ మీడియా రాష్ట్ర కమిటీ సభ్యులు మిన్ పూర్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. గతంలో ప్రభుత్వం ఇచ్చిన హెల్త్ కార్డులు కూడా హాస్పటలల్లో పనిచేస్తున్నాయని, అవసరం ఉన్నవారు సంప్రదిస్తే, వారికి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఐజేయు నేషనల్ కౌన్సిల్ సభ్యులు బుక్క అశోక్ మాట్లాడుతూ దాదాపుగా జిల్లాలో అన్ని మండలాలకు డబుల్ బెడ్రూమ్ ఇల్లు మంజూరు అయ్యాయని, ఇంకా డబుల్ బెడ్రూంలో అందని మూడు నాలుగు మండలాల విలేకరులకు కూడా, డబుల్ బెడ్ రూమ్ లు అందే విధంగా కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. జిల్లా ప్రధాన కార్యదర్శి అంపటి సంతోష్ మాట్లాడుతూ జర్నలిస్టులకు ఒక ధైర్యంగా టీయూడబ్ల్యూజే పనిచేస్తుందన్నారు. అనంతరం వివిధ జర్నలిస్టు సంఘాలకు చెందిన పలువురు జర్నలిస్టులు టీయూడబ్ల్యూజేలో చేరారు. వారికి శంకర్ దయాల్ చారి సభ్యత్వ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు నాగరాజు, జిల్లా కోశాధికారి పూడెం దేవరాజ్, జిల్లా సంయుక్త కార్యదర్శి మర్కు నగేష్, మాజీ రామాయంపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మద్దెల సత్యనారాయణ, సీనియర్ జర్నలిస్టులు అమరేందర్ రెడ్డి, పటేరి రాము, రాగి లింగం కట్ట ప్రభాకర్, బొంతల సత్యనారాయణ, బల్ల యాదగిరి, రామారపు యాదగిరి, కర్రె నరేందర్, నారాయణ, ప్రభుతో పాటు పలువురు పాల్గొన్నారు.



# మండల సమైక్య ఆధ్వర్యంలో మహాసభ సమావేశం

**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండల కేంద్రంలో సోమవారం మండల సమైక్య వివోఏల ఆధ్వర్యంలో గ్రామ మహిళలచే గ్రామీణ పేద నిర్మూలన మహాసభ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 2024-25 కి గాను మహిళా గ్రూపులకు అందించిన లావాదేవీలను వివరించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం పావుల వడ్డీ రుణాలను అందించడం జరుగుతుందని ప్రభుత్వం అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళసంక్షేమ అభివృద్ధికి ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు.

# యూరియా కోసం క్యూ లైన్ లో నిలబడ్డ రైతులు

**రామాయంపేట మేజర్ న్యూస్**



నిజాంపేట మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో సోమవారం యూరియా లోడ్ లారీ రావడంతో సొసైటీ వద్ద రైతులు కిక్కిరిసి పోయారు. సొసైటీ నిర్వాహకులు పోలీసుల ఆధ్వర్యంలో రైతుల నుండి పట్టా పాసు బుక్, ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొని రైతుకు రెండు యూరియా సంచులను అందించారు. రైతులు ఆందోళన చెందవద్దని ప్రభుత్వం రైతులకు యూరియా అందించే విషయంలో దృష్టి సారించిందన్నారు. ప్రతి ఒక్క రైతుకు యూరియా అందిస్తామని తెలిపారు.

# జానపద పాట చిత్రీకరణ



**రామాయంపేట మేజర్ న్యూస్**

నేటి కాలంలో జానపద పాటలను ప్రజలు ఎంతగానో ఆదరిస్తున్నారని రచయిత నాగం పరుశురాం అన్నారు. ఈ మేరకు రామాయంపేట పరిసర ప్రాంతాల్లో పాటను చిత్రీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పల్లెను తట్టే విధంగా జానపదాలు ప్రజల అనుభవాలకు అనుకూలంగా పాటలను చిత్రీకరించడం జరుగుతుందన్నారు. ఈ పాటలు భర్త కోసం భార్య పడే ఆవేదనను ఈ పాటలో చిత్రీకరించడం జరుగుతుందన్నారు. కెమెరామెన్ శివ వెలుపుల, హీరోయిన్ లాస్య, హీరో సురేష్ తదితరులు ఉన్నారు.

# కాటమయ్య సేఫ్టీ కిట్టు పై గీత కార్మికులకు అవగాహన....

**మద్దూరు/మేజర్ న్యూస్...**



మద్దూరు మండలంలోని వంగపల్లి గ్రామంలో కాటమయ్య సేఫ్టీ కిట్టు పై చేర్యాల ఎక్సైజ్ ఎస్సై గుగులోతు సువర్ణ గీత కార్మికులకు సోమవారం అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కాటమయ్య సేఫ్టీ కిట్టు వినియోగం పట్ల గీత కార్మికులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ సిబ్బంది, కల్లు గీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్‌ను మా గ్రామం నుండి తరలించాలి

**-కలుషిత నీరుతో చెరువులోని చేపలు మృతి చెందుతున్నాయి**
**-బస్సపూర్ డంపింగ్ యార్డు ముందు గ్రామ ప్రజల ఆందోళన**
**-భారీగా నిలిచిపోయిన చెత్త ఆటోలు, ట్రాక్టర్లు**



**సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:**
డంపింగ్ యార్డ్ నుండి వచ్చే దుర్గంధంతో తాము అనారోగ్యాల పాలవుతున్నామని, అక్కడ ఉండే చెత్త వల్ల భూగర్భ జలాలు సైతం కలుషితమవుతున్నాయని వెంటనే డంపింగ్ యార్డ్ను తమ గ్రామం నుండి తరలించారని బుస్సా పూర్ గ్రామ రైతులు అన్నారు. సోమవారం మండల పరిధిలోని బుస్సాపూర్ గ్రామ శివారులో సిద్దిపేట మున్సిపల్ ఆద్వర్యంలో నిర్వహించబడుతున్న డంపింగ్ యార్డ్ వల్ల తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లు తెలుపుతూ, డంపింగ్ యార్డు ముందు చెత్త వాహనాలను లోపలికి రాకుండా అడ్డుగా కూర్చుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డంపింగ్ యార్డు వల్ల తమ గ్రామ చెరువులు కలుషితం అవుతున్నాయని, ఆ నీటిని తాగి చేపలు చనిపోయినట్లు తెలిపారు. పశువులు సైతం ఆ కలుషిత నీరు త్రాగి రోగాల భారిన పడుతున్నాయని వాపోయారు. విషయం తెలుసుకున్న సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్, రూరల్ ఎమ్మార్వో స్వామి, సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను లు అక్కడికి చేరుకొని రెండు వారాల్లోగా సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని నచ్చ చెప్పారు. దీంతో వారు నిరసనను విరమించారు.

**మృతి చెందిన చేపలకు నష్టపరిహారం అందించాలి....**

సిద్దిపేట రూరల్ మండలం బుస్సాపూర్ గ్రామంలోని డంప్ యార్డు నుండి కలుషిత నీరు తమ చెరువులో చేరి చేపలు మృతి చెందాయని, వాటికి నష్టపరిహారం అందించాలని కోరుతూ తోగుట మండలం వరదరాజు పల్లి గ్రామస్తులు కలెక్టర్ కు అర్జీని అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్స్యకారులమైన తాము చేపల వృత్తియే ప్రధానంగా జీవనం కొనసాగిస్తున్నామని, కాగా తమ గ్రామ శివారులో సిద్ధిపేట మున్సిపాలిటీకి చెందిన చెత్తను తీసుకొచ్చి పారబోయడంతో పాటు, బయో ఎరువులు, బయో గ్యాస్ యూనిట్లు ఏర్పాటు చేశారని, దాని నుండి వెలువడే వ్యర్థ పదార్థాలను, కలుషిత నీటిని దిగువన ఉన్న తమ గుట్టకాడికుంటలోకి వదులుతున్నారని, దీంతో దాదాపు 10 టన్నుల చేపలు చనిపోయినట్లు, 20 లక్షల రూపాయల నష్టం వాటిల్లినట్లు తెలిపారు.

# నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కేర్ టేకర్, ఏఎన్ఎం లను సస్పెండ్ చేయాలి



**సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:**
మండల పరిధిలోని మోడల్ స్కూల్ హాస్టల్ లో విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కేర్ టేకర్, ఏఎన్ఎం లను సస్పెండ్ చేయాలని ఏబీవీపీ హాస్టల్స్ కన్వీనర్ వేల్పుల రాజ్ కుమార్ అన్నారు. సోమవారం హాస్టల్ ముందు స్టూడెంట్స్ తో కలసి ఏబీవీపీ ఆధ్వర్యంలో మూడు గంటల పాటు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్టూడెంట్స్ తో కలసి మాట్లాడుతూ హాస్టల్లు సమస్యల నిలయంగా మారిందని, హాస్టల్ సమస్యలను కేర్ టేకర్ దృష్టికి తీసుకువస్తే వ్యక్తిగత దూషిస్తుందని, పురుగుల అన్నం పెడుతూ బూతులు తిడుతుందని ఆరోపించారు. అధికార్ల దృష్టికి అనేకసార్లు తీసుకెళ్లిన విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహించడం దారుణమైన చర్య అన్నారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారి ఇలాంటి నిర్లక్ష్యపు అధికారులను గుర్తించి వెంటనే సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట నగర కార్యదర్శి పరశురాం, భాను, లోకేష్, శుభం, సౌమ్యశ్రీ తదితరులు పాల్గోన్నారు.

# వ్యక్తిగత శుభ్రతతోనే ఆరోగ్యం..



**మేజర్ న్యూస్, నంగునూరు:-**
పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రత పాటిస్తే ఆరోగ్యం లభిస్తుందని రాజగోపాలపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఉదయ్ కుమార్ అన్నారు. సోమవారం నంగునూరు మండలం పాలమాకుల షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ వసతి గృహాన్ని ఆయన సందర్శించి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రతి విద్యార్థి వ్యక్తిగత శుభ్రత పాటించాలని సూచించారు. ఇటీవల కురిసిన వర్షాలకు సీజనల్ గా డెంగ్యూ, మలేరియా, ఫైలేరియా, చికెన్ గున్యా లాంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. వసతి గృహంలో పరిసరాల శుభ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రత పాటించేలా దృష్టి సారించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం వంటగదిని పరిశీలించి విద్యార్థులకు అందించే కూరగాయలను, పప్పులను పరిశీలించారు. ప్రతిరోజు విద్యార్థులకు తాజా కూరగాయలు అందేలా చూడాలన్నారు. ప్రస్తుత సీజన్ లో జ్వరాలు వస్తే వెంటనే దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలని సూచించారు. డాక్టర్ వెంట హెచ్ ఈ ఓ స్వామి,వార్డెన్ గణేశ్, ఏఎన్ఎం పద్మ, హెల్త్ అసిస్టెంట్ మహేందర్ లు ఉన్నారు

# తహసిల్దార్ కార్యాలయంలో రేషన్ డీలర్ల వినతి



**మద్దూరు/మేజర్ న్యూస్....**
మద్దూరు మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో మద్దూరు మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు మహమ్మద్ కరీముద్దీన్ ఆధ్వర్యంలో సోమవారం సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రేషన్ డీలర్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నుండి తమకు రావాల్సిన పెండింగ్ కమిషన్ డబ్బులు ఇప్పించాలని కోరారు. రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థుల ఆర్థిక సాయం....



**మద్దూర్/మేజర్ న్యూస్....**
మద్దూరు మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల అభివృద్ధి కోసం 1979-80 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధి కోసం సోమవారం పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు సర్వర్ మోహినుద్దీన్ కి 25వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ పాఠశాలలో తమ చదువుకుని ఉన్నత స్థాయిలో ఉన్నామని పాఠశాల అభివృద్ధి కోసం తమ వంతు కృషిని అందజేస్తున్నట్లు తెలిపారు. రాబోవు రోజులలో పాఠశాల అభివృద్ధి కోసం తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని అన్నారు. అనంతరం పాఠశాల అభివృద్ధికి ఆర్థిక సాయం అందజేసిన పూర్వ విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తుమ్మలపల్లి నారాయణ ఎసిపి, నలసాని వెంకట బాల, గోపాల్ రెడ్డి, కృష్ణారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.


సూర్య
24 Aug 2025 - Page 5
చదవాలంటే మూడు
కిలోమీటర్లు నడవాల్సిందే

# సూర్య కథనానికి స్పందన........

కుకునూరుపల్లి మండల పరిధిలోని బొబ్బాయిపల్లి గ్రామ శివారులో బతుకుదెరువు కోసం పలు కుటుంబాలు కళింగ కోళ్ల ఫారంలో పనిచేస్తున్నారు. వారి కుటుంబాల పిల్లలు కోళ్ల ఫారం నుండి బొబ్బాయిపల్లి ప్రాథమిక పాఠశాలకు ప్రతిరోజు ఉదయం 3 కిలోమీటర్లు సాయంత్రం మూడు కిలోమీటర్లు పాఠశాలకు వెళ్లడంపై నేటి దినపత్రిక సూర్య ప్రచురించింది.ఆకథనానికి స్పందించిన ఎంపీడీవో రాంప్రసాద్, సోమవారం ఎంఈఓ బచ్చలి సత్తయ్య పంచాయతీ సెక్రెటరీ తోకలసి కళింగ కోళ్ల ఫారం యజమాన్యంతో మాట్లాడారు.విద్యార్థులను కాలినడకతో పాఠశాలకు వెళ్లడంపై కోళ్ల ఫారం యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.రెండు రోజుల్లో విద్యార్థులకు అటో సౌకర్యం కల్పిస్తామని యజమాన్యం హామీ ఇచ్చారు.

# వికలాంగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**మేజర్ న్యూస్, నంగునూరు:-**
ఎన్నికల ముందు సీఎం రేవంత్ రెడ్డి వికలాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వికలాంగుల సంక్షేమ సంఘం సిద్దిపేట జిల్లా మాజీ అధ్యక్షుడు కట్కూరి యాదగిరి డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో అలవి కాని హామీలను ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం నేడు వాటిని గాలికి వదిలి చేతకాని పాలనను సాగిస్తోందని విమర్శించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకులు ఆరెపల్లి రాజయ్య, దేవులపల్లి కనకయ్య లతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ఎన్నికల వేళలో వికలాంగులకు పెన్షన్ రూ.4 వేల రూ.6 వేలకు పెంచుతామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత మాట తప్పారని ఆరోపించారు. వికలాంగులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేదని మండిపడ్డారు. సిఎం రేవంత్ రెడ్డి వికలాంగులకు ఇచ్చిన ప్రతి హామీని వెంటనే అమలు చేయాలని లేని పక్షంలో వికలాంగులతో కలిసి సీఎం కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు.

# బ్యాంకుల భద్రతపై పోలీస్ కసరత్తు




**సంగారెడ్డి , ఆగస్టు 25 (మేజర్ న్యూస్):** బ్యాంకుల భద్రతా చర్యలపై సంగారెడ్డి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం జరిగింది. జిల్లాలోని సుమారు 100 మంది బ్యాంకర్లతో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపీఎస్ ఈ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ "ప్రతి బ్యాంకులో సీసీ కెమెరాలు సరిగా పనిచేస్తున్నాయా అన్నది తరచూ పరిశీలించాలి. వాల్ సెన్సార్లు, సెక్యూరిటీ అలారమ్స్ తప్పనిసరిగా అమర్చాలి. అవసరమైతే లైసెన్స్‌డ్ ఆయుధాలు కలిగిన సిబ్బందిని గార్డులుగా నియమించుకోవాలి. సమీప పోలీస్ స్టేషన్ వివరాలు, అధికారుల ఫోన్ నంబర్లు సిబ్బందికి తెలిసి ఉండాలి" అని సూచించారు.అలాగే సైబర్ నేరాల నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలని బ్యాంకర్లను ఆదేశించారు. "ఓటీపీ, పిన్, పాస్‌వర్డ్ వంటి వివరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఖాతాదారులు ఎవరికీ చెప్పరాదు అని అవగాహన కల్పించాలి. కొత్త ఖాతాలు ఓపెన్ చేసే సమయంలో ఖాతాదారుల ఆధార్, ఫోన్ నంబర్ వంటి వివరాలను కచ్చితంగా సరిచూసుకోవాలి. సైబర్ మోసాల్లో చిక్కుకున్న బాధితులకు రీఫండ్ ప్రక్రియ వేగవంతం చేయడంలో బ్యాంకులు పోలీసులకు సహకరించాలి" అని అన్నారు."సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్ లేదా %www.cybercrime.gov.in% లో ఫిర్యాదు చేయాలి" అని ఎస్పీ పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో డి4సి డీఎస్పీ వేణుగోపాల్ రెడ్డి, లీడ్ బ్యాంక్ మేనేజర్ నర్సింగ్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ శివకుమార్, ఫింగర్ ప్రింట్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రావు, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ రమేష్, ఎస్బీ ఇన్స్పెక్టర్ కిరణ్‌తో పాటు బ్యాంక్ మేనేజర్లు, అసిస్టెంట్ మేనేజర్లు పాల్గొన్నారు.

# పేదల పెన్నిధి దివంగత నేత స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల కిష్టారెడ్డి కి ఘన నివాళులు



**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**

పేదల పెన్నిధి నారాయణఖేడ్ ప్రజల ఆశాజ్యోతి దివ్యాంగత నేత స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల కిష్టారెడ్డి పదవ వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పించిన కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా వారి వర్ధంతి సభ నారాయణఖేడ్ లోని మహా ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ కిష్టారెడ్డి గారి 10వ వర్ధంతి సభను వారి కుమారులు,నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవ్ రెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారుఈ సందర్భంగా జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్ జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మికాంతారావు జిల్లా ముఖ్య అతిథులుగా హాజరై, స్వర్గీయ కిష్టారెడ్డి గారికి ఘన నివాళులు అర్పించారు. ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్ మాట్లాడుతూ,"కిష్టారెడ్డి నారాయణఖేడ్ నియోజికవర్గ అభివృద్ధికి అమూల్యమైన సేవలు అందించారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ, ఆయన ఆశయాలను సాకారం చేయడానికి కృషి చేస్తున్నాంనారాయణఖేడ్ కీర్తిశేషులు మాజీ పీఏసీ చైర్మన్ శాసనసభ్యులు పట్లోళ్ల కిష్టారెడ్డి గారి 10వ వర్ధంతి మా ఫంక్షన్ హాల్ కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శెట్కార్. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ఎంపీ సురేష్ కుమార్ శెట్కర్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గం భీష్మ పితామహుడు కీర్తిశేషులు పట్లోళ్ల కిష్టారెడ్డి పదవ వర్ధంతి కార్యక్రమం పీకే ఆర్ ఘాట్ వద్ద పుణ్యతిథి కార్యక్రమం నిర్వహించి. ఈ తక్షశిలా స్కూల్లో నూతన పీకేఆర్ విగ్రహం ఆవిష్కరించి పూలమాల వేసి నివాళులు అర్పించిన కుటుంబ సభ్యులు కార్యకర్తలు నాయకులు. మరియు మా ఫంక్షన్ హాల్లో సంస్మరణ సభ కార్యక్రమం నిర్వహించారు. సంస్మరణ సభలో ముఖ్య అతిథులు ప్రసంగించి బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి తోడ్పడి నియోజవర్గ అభివృద్ధికి బాటలు వేసిన సారధిగా కొనియాడారు. వక్తులు ప్రసంగిస్తూ తండ్రి చూపిన బాటలోనే నడుస్తున్న కుమారులు శాసనసభ్యులు డాక్టర్ పట్లోల సంజీవరెడ్డి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రశంసించారు. ప్రజలకు అందుబాటులో కిష్టారెడ్డి కుటుంబం ముందు వరుసలో ఉందని తెలిపారు. పది సంవత్సరాలు గడిచినా కూడా అభిమానం తగ్గని నేతగా పీకేఆర్ ప్రజల మదిలో చిరస్థాయిగా నిలిచి ఉంటాడని తెలియజేశారు. ప్రజలకు నిరంతరం కష్టసుఖాలలో అందుబాటులో ఉండి వారు సూచించిన బాటలోనే నడుస్తున్న వారి కుమారులకు కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా తోడ్పాటు అందిస్తామని నేతలు సూచించినారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిసిసి అధ్యక్షులు నిర్మల జగ్గారెడ్డి గారు.జిల్లా గ్రంధాలయ చైర్మన్ అంజయ్య. నగేష్ కుమార్ షెట్కర్ జిల్లా ప్రణాళిక మాజీ సభ్యులు గిరిధర్ రెడ్డి టీజీఐసీ చైర్మన్ ఉజ్వల్ రెడ్డి.చెరుకు శ్రీనివాస్ రెడ్డి. సుప్రభాత రావ్ ఆవుల రాజిరెడ్డి. రాష్ట్ర నాయకులు పట్లోల చంద్రశేఖర్ రెడ్డి.పట్లోల సుధాకర్ రెడ్డి జిల్లా నాయకులు.డీసీఎంఎస్ మాజీ చైర్మన్ సిద్ధన్న పాటిల్. గారులి నియోజకవర్గ గ్రామాల నుండి తండోపతండాలుగా వచ్చిన నాయకులు కార్యకర్తలు ప్రజలు అభిమానులు పంచగామ గ్రామంలో పీకేఆర్ ఘాట్ వద్ద పూలమాలలు వేసి నివాళులు తెలిపి మా ఫంక్షన్ హాల్ లో సంస్మరణ సభలో పాల్గొని విజయవంతం చేశారు .ఈ కార్యక్రమంలో తాలూకా మాజీ జెడ్పిటిసిలు మాజీ ఎంపీపీలు. మాజీ సర్పంచులు. మాజీ ఎంపిటిసిలు. మాజీ వార్డు సభ్యులు. జిల్లా నాయకులు నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారూ



## రూ. 63 లక్షల గంజాయి పట్టివేత

**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి**



ఆంధ్ర ఒరిస్సా బార్డర్ నుంచి రెండు కార్లలో 122.85 కేజీల గంజాయిని తరలిస్తుండగా సంగారెడ్డి డిటిఎఫ్ టీం సోమవారం పట్టుకున్నారు.ఏవోబి నుంచి గంజాయి మహారాష్ట్రకు వెళుతుందనే సమాచారంతో సంగారెడ్డి కంది మండలం చేర్యాల గేటు వద్ద కాపు కాసి మహారాష్ట్రకు చెందిన వాహనాలను నిలిపి తనిఖీలు నిర్వహించారు.కార్లలో పైన చూస్తే.. ఏ రకమైనటువంటి గంజాయి కనిపించదు. కానీ కారు డిక్కీలోనూ కారు బాడీ కింద ప్రత్యేకమైనటు వంటి అరలు చేయించి గంజాయిని సరఫరా చేస్తున్న విషయాన్ని డిటిఎఫ్ సిఐ దుబ్బాక శంకర్, నజీర్ పాషా సిబ్బంది కలిసి చేదించారు.ఒక కారులో 69.5 కేజీలు, మరో కారులో 53.3 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.అబ్దుల్ వహాబ్ సయ్యద్ మహారాష్ట్రకు చెందిన వ్యక్తి తో పాటు ఉమాకాంత్ సబర్ అనే ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేశారు.చాంద్ మహమ్మద్ అనే వ్యక్తి పరారీలో ఉన్నట్లు ఎక్సైజ్ మెదక్ డిప్యూటీ కమిషనర్ జ్. హరి కిషన్ సంగారెడ్డిలోని ఎక్సైజ్ ఎక్సైజ్ సూపరిడెంట్ కార్యాలయంలో సోమవారం సాయంత్రం నిర్వహించిన మీడియా సమావేశంలో వెల్లడించారు డిటిఎఫ్ టీం సభ్యులతో పాటు సంగారెడ్డి ఎక్సైజ్ సూపర్డెంట్ నవీన్ చంద్ర ఆధ్వర్యంలో ఈ ఆపరేషన్ కొనసాగింది. పెద్ద మొత్తంలో గంజాయిని పట్టుకున్నటువంటి సంగారెడ్డి డిటిఎఫ్ టీం ను ఎక్సైజ్ సిబ్బందిని ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ షానవాస్ ఖాసీం అభినందించారు.

## ప్రతి ఒక్కరు ఇంటి ముందు మొక్కలు పెంచాలి

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**



హరితహారం లో భాగంగా 2, 3 వార్డులలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు మొక్కల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా చిరు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలను నాటినట్లయితే మానవ మనుగడకు అవసరమైన ఆక్సిజన్ లభిస్తాయి అన్నారు. చెట్లు అధికంగా పెంచడం ద్వారా సకాలంలో వర్షాలు కురుస్తాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల కోసమై ఎన్నో పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మునిపల్లి సత్యనారాయణ, లాల్ వంద్ సత్యనారాయణ, జీవన్, వాజిద్, మోహిస్,చంద్రయ్య, మానయ్య, వార్డ్ ఆఫీసర్ విజయకుమార్, శ్యాం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత రైతులకు న్యాయం చేయాలని తాసిల్దార్ కు వినతిపత్రం

**జిన్నారం మేజర్ న్యూస్:**

జిన్నారం మున్సిపల్ కేంద్రంలోని సర్వే నంబర్ 1, జంగంపేట సర్వే నంబర్ 376 లోని బాధిత రైతులకు న్యాయం చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు ప్రతాప్ రెడ్డి అన్నారు. సోమవారం జిన్నారం ఆర్ ఐ జయప్రకాశ్ నారాయణ కు వినతి పత్రం అందజేశారు. 180 ఎకరాల ప్రభుత్వ భూమిని హెచ్ఎండీఏకు అప్పగించి, ఎకరాకు 600 గజాలు ఇస్తామని రైతులకు సర్టిఫికెట్లు జారీ చేశారు. అయితే 3 సంవత్సరాలు గడిచినా, గత ప్రభుత్వం గానీ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గానీ రైతులకు న్యాయం చేయలేదని ఆయన ఆరోపించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ప్రతాపరెడ్డి, జిన్నారం మున్సిపల్ శాఖ అధ్యక్షుడు జగన్ రెడ్డి,నాయకులు, కార్యకర్తలు, బాధిత రైతులు పాల్గొన్నారు.



సూర్య



## సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**



కంగ్టి మండలం జంగి గ్రామానికి చెందిన తోట రాములు కి 18,000 రూపాయలు. మరియు గొల్ల రుక్మిణి కి 15,000 రూపాయల వారి ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను సోమవారం లబ్ధిదారులకు అందజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట కంగ్టి మండల ఉపాధ్యక్షుడు దత్తు రావ్, అంజయ్య చారి,ఈశ్వర్ రావు,శివాజీ రావ్,మక్త వెంకట్ రెడ్డి,పోల్కం కిష్టయ్య ,శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## జిన్నారంలో శాంతి సమావేశం

**జిన్నారం మేజర్ న్యూస్:**

జిన్నారం మున్సిపల్ కార్యాలయంలో గణేష్ నవరాత్రుల సందర్భంగా సోమవారం శాంతి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సీఐ నయీముద్దీన్ మాట్లాడుతూ...గణేష్ మండప నిర్వాహకులు తప్పనిసరిగా పోలీస్ అనుమతి తీసుకోవాలని సూచించారు. ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలను జరిగేలా సహకరించాలన్నారు. సీఐ నయ్ ముద్దీన్ మాట్లాడుతూ, మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. లా అండ్ ఆర్డర్ నిబంధనలు పాటించి ఉత్సవాలను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గణేష్ మండప నిర్వాహకులు, విద్యుత్ అధికారులు, ఎస్సై హనుమంతు, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకుందాం

**బొల్లారం సిఐ ఎం.రవీందర్ రెడ్డి**



**జిన్నారం మేజర్ న్యూస్:**

బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని కేబిఆర్ కాలనీ భవాని శంకర సాయి సన్నిధి ఆలయంలో స్థానిక సీఐ ఎం.రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం పీస్ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జరిగిన పీస్ కమిటీ సమావేశంలో సిఐ ఎం.రవీందర్ రెడ్డి మాట్లాడుతూ... ఉత్సవ కమిటీ సభ్యులు నిర్వాహకులు తప్పనిసరిగా ఆన్లైన్లో మండపాల ఏర్పాటుకు అనుమతులు తీసుకోవాలన్నారు. మండపాల వద్ద విద్యుత్ కనెక్షన్లు సక్రమంగా ఉండేలా చూసుకోవాలన్నారు. మండపాల పర్యవేక్షణ ఉండాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సహకరించాలన్నారు. పోలీస్ విద్యుత్ ,మున్సిపల్ శాఖల అధికారులు సిబ్బంది సహాయంతో ఉత్సవాలను జయప్రదంగా జరుపుకునేలా నిర్వాహకులు ఉత్సవ కమిటీ సభ్యులు సహకరించాలన్నారు. నిమజ్జన కార్యక్రమానికి మున్సిపల్ యంత్రాంగం అన్ని విధాల సహకరిస్తుందని అధికారులు వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ మల్లికార్జున స్వామి, ఆర్ఓ నర్సింలు, ఎస్సైలు దశరథ్ కృష్ణారెడ్డి ,ఏ డి మాధవరావు, ఏఈ రామకృష్ణారెడ్డి, నాయకులు వి. ప్రవీణ్ రెడ్డి, శేషారెడ్డి, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న జిల్లా పార్టీ అధ్యక్షులు మరియు ఎమ్మెల్యే,మాజీ ఎమ్మెల్యే



**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గం సిర్గాపూర్ మండల కేంద్రంలో నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా పార్టీ అధ్యక్షులు సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ జహీరాబాద్ శాసనసభ్యులు మాణిక్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నుండి రైతులను నిండా ముంచింది అని అమలు కానీ ఆరు గ్యారెంటీలను ఇచ్చి అధికారంలోకి వచ్చింది అన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్తారని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మాట్లాడుతూఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఎమ్మెల్యే సంజీవరెడ్డి నారాయణఖేడ్ నియోజకవర్గానికి మరియు సిర్గాపూర్ మండలానికి చేసింది ఏం లేదని తెలిపారు. ఈరోజు మేము ఇక్కడ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిసి హుటాహుటిన ఉదయాన్నే వచ్చి నల్లవాగు గేట్లు ఓపెన్ చేశారని ప్రాజెక్టు అలుగు వెళ్లి వారం రోజులు కావస్తున్న ఇప్పటివరకు గేట్లు విప్పలేదని ఈరోజు ఈ సమావేశం కారణంగా గేట్లు విప్పారని తెలిపారునల్లవాగు ప్రాజెక్టు కింద రైతులు పంటలు ఎండిపోతున్న చూస్తూ ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు మహిపాల్ రెడ్డి, జంగం శ్రీనివాస్, వైస్ ఎంపీపీ మాధవరావు పటేల్, మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రావు పాటిల్, పరమేష్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విజయ్ బుజ్జి, ఖేడ్ మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్ పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, మాజీ ఎంపీటీసీలు ముజామిల్, శాంతాబాయి, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు బషీర్, మాజీ కౌన్సిలర్ విట్టల్ మాజీ సర్పంచులు సాయగౌడ్, రవీందర్, సంగప్ప, విజయ్ భారతి, పరమేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు యాదవరావు పాటిల్, నాయకులు మాల్గొండ, కిరణ్ రావు పాటిల్, నర్సాగౌడ్, రమేష్ రాజా గౌడ్, ప్రశాంత్ సాగర్,చింటూ నరేష్, మహేందర్ గౌడ్, ప్రసాద్ గ్రామ పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజావాణి అర్జీలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

**వివిధ సమస్యలపై ప్రజల నుండి 96 దరఖాస్తులు స్వీకరణ**

**కారుణ్య నియామకాల ప్రక్రియ వేగం పుంజుకోవాలి**

**అంగన్వాడి సెంటర్లలో మౌలిక వసతులు కల్పన వేగం పెంచాలి**

**పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులకు కలెక్టర్ ఆదేశం**

**అన్ని సంక్షేమ వసతి గృహాలు ఆశ్రమపాఠశాలలు,**

**రెసిడెన్షియల్, అంగన్వాడి సెంటర్లలో విద్యార్థులకు పరిశుభ్రమైన ఆహారం అందాలి.**



**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**

ప్రజావాణిలో వివిధ సమస్యలతో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను పరిష్కరించేందుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, కారుణ్య నియామకాల ప్రక్రియ వేగం పుంజుకోవాలని, అంగన్వాడీ సెంటర్లలో మౌలిక వసతులు కల్పన పురోగతి సాధించాలని లిజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.సోమవారం, జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణిలో లిఅదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ భుజంగరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, ఇతర శాఖల జిల్లా అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా (96) ఆర్జీలను కలెక్టర్ స్వీకరించారు. వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందించి, ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రజావాణి అర్జీల పరిష్కారంలో వేగం పెంచి, త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. అనంతరం జిల్లా అధికారులతో సమీక్షించారు. కారుణ్య నియామకాల విషయంలో అవసరమైన చెక్లిస్ట్ తయారు చేసుకుని రూల్స్ పాటిస్తూ కారుణ్య నియామకాల భర్తీకి చర్యలు తీసుకోవాలని అధికారుల ఆదేశించారు అన్ని సంక్షేమ పాఠశాలలు వసతిగృహాలు రెసిడెన్షియల్ అంగన్వాడి సెంటర్లలో విద్యార్థులకు రుచి సూచితో కలిగిన పరిశుభ్రమైన ఆహారం అందించాలని చెప్పారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా అంగన్వాడీ సెంటర్లలో మౌలిక సదుపాయాలు కల్పన ప్రక్రియ పురోగతి సాధించాలన్నారు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన 41 నూతన అంగన్వాడి భవన సముదాయాల నిర్మాణ ప్రక్రియ త్వరితగతిన ప్రారంభించేలా చూడాలన్నారు. మిషన్ వాత్సల్య కింద నిర్మాణం చేపట్టిన బాలల సదనం త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగంఉన్న నిధులను సద్వినియోగపరుస్తూ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.జిల్లా అభివృద్ధి సంక్షేమలో అధికారులు భాగస్వాములై పని చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# నానో యూరియాతో అధిక ప్రయోజనాలు



**దుబ్బాక మేజర్ న్యూస్:**

ఒక బస్తా సామర్థ్యం గల యూరియా కి బదులు నానో యూరియా వాడటంతో రైతులు అధిక లాభాలు ప్రయోజనం పొందవచ్చని దుబ్బాక మండల వ్యవసాధికారి ప్రవీణ్ కుమార్ అన్నారు.సోమవారం ఏవో ఆధ్వరంలో దుబ్బాక మండలం పద్మనాభుని పల్లి గ్రామంలో నానో యూరియా పై అవగాహన డ్రోన్ సేవల వినియోగం పై దుబ్బాక ఎఫ్ పి ఓ రైతులకు ఫార్టిలైజర్ డీలర్లకు అవగాహన చేశారు. అనంతరం రైతుల పొలాల్లో స్ప్రే చేస్తున్న విధానాన్ని దుబ్బాక ఎఫ్ పి ఓ చైర్మన్ కుకునూరి యాదయ్య డైరెక్టర్ లింగం ఏ ఈవోలు ఫార్టిలైజర్ డీలర్లతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఏవో ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ యూరియా కొరతని అధిగమించడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నానో యూరియాని అందుబాటులోకి తీసుకొచ్చాయన్నారు.ఒక ఎకరం పొలానికి 500 ఎం ఎల్ నానో బాటిల్ ని స్ప్రే చేయాలనీ సూచించారు. 8 నుంచి 10 రోజుల వ్యవధిలో నానో పనితీరు కనిపిస్తుందన్నారు.ఇఫ్కో ద్వారా దుబ్బాక ఎఫ్ పి ఓ కి సబ్సిడీ ద్వారా వచ్చిన డ్రోన్ తో రైతులకు తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనం ఉందన్నారు.నానో యూరియా మొక్కలకు కావాల్సినంత యూరియాని తీసుకుని గాలి కాలుష్యం కాకుండా చూస్తుందన్నారు.రైతులకు ప్రయోజనం చేకూర్చే నానో యూరియాని వాడి అధిక లాభాలు పొందాలని ఏవో సూచించారు. కేవలం రూ. 500లకే నానో యూరియాతో ఎకరం పొలానికి స్ప్రే చేస్తున్నారన్నారు. ఈ అవకాశాన్ని దుబ్బాక మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నామన్నారు.తదనంతరం దుబ్బాక ఎఫ్ పి ఓ చైర్మన్ కుకునూరి యాదయ్య డైరెక్టర్ లింగం మాట్లాడుతూనానో యూరియా వాటడం వల్ల రైతులకు మేలు జరుగుతుందన్నారు. గతంలో నానో యూరియాపై పెద్దగా తెలియకపోవడంతో దాని పని తీరు మాకు అర్థమయ్యేది కాదని దుబ్బాక ఎఫ్ పీ వో ఆధ్వర్యంలో ఇఫ్కో ద్వారా అవగాహన చేయడంతో ప్రస్తుత కాలంలో యూరియా కొరత కారణంగా వ్యవసాయధికారులు అందించిన సలహాలు సూచనలతో రెండు ఎకరాల్లో నానో యూరియా స్ప్రే చేయించాను. 8 నుంచి 10 రోజుల్లో ఈ నానో యూరియా పని తీరు కనిపించిందన్నారు.సొసైటీలో ఉన్న డ్రోన్ యొక్క సేవలు వినియోగించుకుంటూ ఇతర రైతులకు నానో యూరియా పని తీరుపై ప్రచారం చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో రైతులు సొసైటీ సభ్యులు ఉన్నారు.

## యూరియా కోసం రైతులు బారులు....

**కుకునూరుపల్లి మేజర్ న్యూస్....**



ఖరీఫ్ ప్రారంభంలోనే యూరియా కొరత రైతులను కలవరపెడుతుంది. కుకునూరుపల్లి మండల కేంద్రంలో సోమవారం యూరియా లారీ వచ్చిందని సమాచారం మేరకు మండలంలోని వివిధ గ్రామాల రైతులు ఉదయం నుండి రైతు వేదిక వద్ద యూరియా కోసం క్యూలైన్లు కట్టడంతో పోలీసు బందోబస్తు నిర్వహించారు.ఒక పాస్ బుక్ కు ఒకటి లేదా రెండు యూరియా బస్తాలు ఇవ్వడంపై రైతులు అధికారులపై మండిపడుతున్నారు. కుకునూరుపల్లి మండలం వ్యవసాయ అధికారి గోవిందరాజు మాట్లాడుతూ మండలానికి 710 మేటిక్ టన్నుల యూరియా రావాల్సి ఉండగా కేవలం 430 మెట్రిక్ టన్నులు వచ్చింది. 280 టన్నులు షాటేజీ గా ఉందని అన్నారు.విడుదల వారిగా యూరియా పంపిణీ చేస్తామని తెలిపారు.

## బెస్ట్ అవార్డు కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్..



**దుబ్బాక మేజర్ న్యూస్:**

హైదరాబాద్‌లోని బోడుప్పల్‌లో బొమ్మక్ శంకరయ్య కన్వెన్షన్ హాల్‌లో ఆదివారం రాష్ట్రస్థాయి కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో సుమారు 1500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో దుబ్బాక పట్టణానికి చెందిన యువ స్పోర్ట్స్ కరాటే అకాడమీ తెలంగాణ విద్యార్థి వేముల హర్షవర్ధన్ గోల్డ్ మెడల్ సాధించి అద్భుత విజయాన్ని అందుకున్నాడు.గోల్డ్ మెడల్ సాధించిన వేముల హర్షవర్ధన్‌తో పాటు అతని మాస్టర్ బురాని శ్రీకాంత్‌ను రేంజుకి షోటోకన్ స్పోర్ట్స్ కరాటే అకాడమీ ఇండియా వారు అభినందించారు. మాస్టర్ బురాని శ్రీకాంత్‌కు బెస్ట్ కోచ్ అవార్డుతో పాటు మాస్టర్ మమెంటోను కూడా అందజేశారు.ఈ అపూర్వ విజయాన్ని సాధించిన హర్షవర్ధన్ యువ స్పోర్ట్స్ కరాటే అకాడమీ తెలంగాణ ఫౌండర్ స్టైల్ చీఫ్ మాస్టర్ బురాని శ్రీకాంత్‌ను ప్రముఖులు అభినందించారు. వారిలో నిహాన్ షోటోకన్ స్పోర్ట్స్ కరాటే ఆర్గనైజేషన్ ఇండియా వ్యవస్థాపకులు రవీందర్ రేంజుకి షోటోకన్ స్పోర్ట్స్ కరాటే అకాడమీ ఇండియా వ్యవస్థాపకులు మాస్టర్ నగేష్, ప్రెసిడెంట్ అశోక్ జనరల్ సెక్రటరీ నవీన్ కుమార్ సుబ్బు షోటోకన్ కరాటే అకాడమీ వ్యవస్థాపకులు మాస్టర్ సురేందర్ సిద్ధార్థ్ ఉన్నారు.

## మాజీ ఎమ్మెల్యే వర్ధంతి సమావేశంలో పాల్గొన్న దుబ్బాక నియోజకవర్గ ఇంఛార్జ్

**దుబ్బాక మేజర్ న్యూస్:**




నారాయణఖేడ్ ప్రజలకు చిరస్మరణీయ నాయకుడైన స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే పట్లోల్ల కిష్టారెడ్డి తన జీవితాన్ని ప్రజాసేవకు అంకితం చేశారని దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆయన వర్ధంతి సందర్భంగా ఆయనను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి కర్తవ్యమన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ఆయనకు ఉన్న దృఢసంకల్పం అభివృద్ధి పట్ల చూపిన కృషి నేటికీ ప్రజల్లో స్ఫూర్తినిస్తాయని కిష్టారెడ్డి రైతుల సంక్షేమం పల్లెప్రజల అభివృద్ధి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ చూపారన్నారు.

## యూరియా కోసం రైతుల హరిగోస

**మద్దూర్/మేజర్ న్యూస్....**

యూరియా కోసం రైతులు హరి గోస పడుతున్న సంఘటన మద్దూరు మండలంలోని రేబర్తి లో సోమవారం చోటుచేసుకుని. మద్దూరు మండలంలోని రేబర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం వద్ద యూరియా కోసం రైతులు బారులు తీరి గంటలు తరబడి ప్రకాపులు కాసారు. గంటల తరబడిగా పడి కాపులు కాసిన యూరియా దొరకక పలు రైతులకు అందనిపలంగా మారి నిరాశతో వెనుతిరిగి వెళ్లిపోయారు. రేబర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయానికి సోమవారం ఒకే లోడ్ యూరియా వచ్చింది. యూరియా వచ్చిందని తెలుసుకున్న మద్దూరు ఉమ్మడి మండల రైతులు కార్యాలయం వద్దకు యూరియా కోసం వందలాదిమంది రైతులు తరలివచ్చారు. దీంతో పలు రైతుల మధ్య తోపులాట జరిగింది. అనంతరం పోలీస్ ప్రహర మధ్య రైతులకు యూరియాను పంపిణీ చేశారు. పంటలు సాగు చేసి మూడు నెలలు గడుస్తున్నప్పటికీ ఇప్పటికీ రైతులకు సరిపడా యూరియా అందకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ప్రైవేటు ఫర్టిలైజర్ షాప్ ల వద్దకు వెళితే అధిక ధరలకు కొనలేకపోతున్నామని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు సరిపడా యూరియాను అందించాలని పలు రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



## గిరిజన రైతుపై పి.ఎస్ లో ఆర్ఐ ఫిర్యాదు

**పాపన్నపేట మేజర్ న్యూస్:**

రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమమే లక్ష్యంగా పలు కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ కొంతమంది రెవెన్యూ అధికారుల ధన దాహంకు తోడు నిర్లక్ష్య వైఖరి మూలంగా రైతన్నలు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ దయనీయ స్థితిలో తిరగాల్సిన దుస్థితి నెలకొంది. ప్రశ్నిస్తే ఏకంగా పోలీసులకు ఫిర్యాదు చేసి తమపై దాడికి వచ్చారంటూ భయ భ్రాంతులకు గురి చేస్తున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. తాజాగా మండల కేంద్రమైన పాపన్నపేట రెవెన్యూ కార్యాలయానికి బాధిత రైతు టేక్మాల్ మండల పరిధిలోని ముత్యాల బంధం తండాకు చెందిన రామావత్ సక్రు సోమవారం పలువురు గిరిజన రైతులతో కలిసి పౌతి కోసం వచ్చారు. గత కొన్ని రోజులుగా తహశీల్ కార్యాలయం చుట్టూ తమ మరణించిన తల్లి పేరుపై ఉన్న భూమిని తమ పేరు మీదకు మార్చాలంటూ దరఖాస్తు పెట్టుకున్నారు. తమ పొలం పనులు మానేసి ఏకంగా కుటుంబ సభ్యులందరూ తహశీల్ కార్యాలయం ముందర పడిగాపులు కాస్తున్నా పట్టించుకోవడంలేదని బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ఐతే ఈ విషయమై స్థానిక ఆర్ ఐ ని తమ పని ఎందుకు చేయడం లేదని రెవెన్యూ కార్యాలయం ముందే వివిధ పనుల నిమిత్తం వచ్చిన రైతుల ముందు బాధిత రైతు నిలదీశాడు. దీంతో ఆగ్రహించిన ఓ రెవెన్యూ ఇన్స్పెక్టర్ తమపై రైతు దుర్భాషలాడుతున్నాడని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు రంగ ప్రవేశం చేశారు. ప్రజల పన్నుతో వేతనాలు తీసుకుంటున్న అధికారులు అదే ప్రజలకు పరిస్థితిని అర్థమయ్యేలా వివరించడం మాని పోలీసులకు అప్పగించడం ఎంతవరకు సమంజసమని పలువురు గిరిజన రైతు నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై పాపన్నపేట ఎస్సై గౌడ్ ను అడగగా తమపై గిరిజన రైతులు దుర్భాషలాడుతున్నారని ఆర్ఐ ఫిర్యాదు చేయడంతో పోలీసులను పంపించినట్లు వివరించారు. పాపన్నపేట తహసిల్దార్ సతీష్ కుమార్ ను వివరణ కోరగా విచారణ చేస్తున్నామని, విచారణ అనంతరం సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఇదిలా ఉండగా ఆర్ఐ ఫిర్యాదుతో రైతులను పాపన్నపేట పోలీసులు పోలీస్ స్టేషన్ కు పిలిచారు. మధ్యాహ్నం మూడు గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు కుటుంబ సభ్యులతో ఆ రైతు పోలీస్ స్టేషన్ లోనే ఉన్నాడు. దాదాపు రాత్రి ఎనిమిది గంటలకు పోలీస్ స్టేషన్ చేరుకున్న ఆర్ఐ రైతులను క్షమాపణ చెప్పాలని లేదంటే కేసు రిటర్న్ తీసుకోనని ఒత్తిడి తెచ్చినట్లు సమాచారం. దీంతో భయభ్రాంతులకు గురైన ఆ రైతు క్షమాపణ చెప్పడంతో ఫిర్యాదును వెనక్కి తీసుకున్నట్లు సమాచారం. భూ సమస్య, పరిష్కార మార్గాలు ఎలా ఉన్నా రైతు తమ కుటుంబ సభ్యులతో కలిసి రాత్రి ఎనిమిది గంటల వరకు పోలీస్ స్టేషన్ లో ఉండడం పట్ల సర్వత్రా విమర్శలు వెలువెత్తుతున్నాయి. రైతుల పట్ల ఆర్ఐ తీరుపై స్థానిక రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.